


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

శనివారం 02 ఆగస్టు 2025

పేజీలు - 11




దేశంలో ఎక్కువ పెన్షన్ ఇస్తున్నది మనమే

పేదలకు సేవ చేసే కలిగే ఆనందం

ఎందులోను కలగదు

2028 డిసెంబర్ నాటికి స్టీల్‌ప్లాంట్ తొలిదశ పూర్తి..

రూ.3,800 కోట్లతో హంద్రీనీవా పనులు

ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ ప్రారంభిస్తున్నాం

గూడెంచెరువు ప్రజావేదికలో వెల్లడించిన

సీఎం చంద్రబాబు

# సీమ అభివృద్ధికి.. రోడ్ మ్యాప్!

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే తోక కట్‌చేస్తా! : సీఎం బాబు స్ట్రాంగ్ వార్నింగ్

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

దేశంలోనే ఎక్కువ పింఛను ఇచ్చే రాష్ట్రం ఏపీ అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. అర్హులైన వితంతువులకు, వృద్ధులకు సాయం చేస్తున్నామని చెప్పారు. పింఛన్ల విషయంలో మన తర్వాత తెలంగాణ, కేరళ రాష్ట్రాలు తర్వాతి స్థానాల్లో ఉన్నాయన్నారు. పేదలకు సాయం చేస్తే కలిగే తృప్తి మరిదేంట్లోనూ రాదని చెప్పారు. ఎన్టీఆర్ ఆలోచన నుంచే రాయలసీమకు సాగునీటి ప్రాజెక్టులు రూపొందించినట్లు ఏపీ సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. రూ.3,800 కోట్లతో హంద్రీనీవా పనులు చేపట్టామని తెలిపారు. త్వరలోనే హంద్రీనీవా పనులు పూర్తిచేసి చెరువులన్నీ నింపుతామని స్పష్టంచేశారు. సముద్రంలోకి వెళ్లే నీటిని వాడుకుంటే కరవు అనేదే ఉండదని పేర్కొన్నారు. ..మిగతా 4పేజీలో



మహిళా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై నల్లపురెడ్డి

ప్రసన్నకుమార్‌రెడ్డి మాటలు సమర్థిస్తారా?

జగన్ అండ్ కో ఇలాంటి వ్యక్తులకు

రాజకీయాలకు అవసరమా?

తస్మాత్ జాగ్రత్త.. డ్రోన్ల పర్యవేక్షణ ఉంది

అతిక్రమిస్తే చర్యలు తప్పవు..

## ఉత్సాహంగా.. సీఎం పర్యటన



ఘనస్వాగతం పలికిన మంత్రులు, జిల్లా నేతలు, అధికారులు

గూడెంచెరువులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

చేనేత కుటుంబంతో ముఖాముఖి..ఆర్థిక పరిస్థితులపై ఆరా

ఆటోలో ప్రజావేదికకు చేరుకున్న సీఎం చంద్రబాబు

2 లో

పర్యాటక అభివృద్ధికి

## మాస్టర్ ప్లాన్

డిసెంబరు 26,27 తేదీల్లో గండికోట ఉత్సవాలు

సాస్కి పథకం కింద గండికోట పర్యాటక ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన సీఎం

4 లో

జెడ్పీటీసీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన

## మారెడ్డిలతా రెడ్డి



2లో

## జెడ్పిటిసి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన మారెడ్డిలతా రెడ్డి

కడప ప్రతినిధి –మేజర్‌న్యూస్:టిడిపి పులివెందుల నియోజక వర్గం ఇన్‌చార్జ్ బీటెక్ రవి సతీమణి మారెడ్డి లతారెడ్డి జెడ్పిటిసి అభ్యర్థిగా నామి నేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం జిల్లా పరి షత్ కార్యాలయంలో పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నిక స్థానానికి సంబంధించి తెలుగుదేశం పార్టీ తరుపున కూటమి నాయకులు కడపజిల్లా టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి,రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ బీజేపీ సీనియర్ నేత వంగల శశి భూషణ్ రెడ్డి, ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి సీఈవో ఓబులమ్మకు పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సతీమణి మారెడ్డి లతారెడ్డి నామినేషన్ దాఖల పత్రాలను అందించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ పులివెందుల మండల పరిధిలో జరగబోవు జెడ్పిటిసి ఎన్నికలలో తప్పకుండా విజయం సాధిస్తామని, పులివెందుల నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే కూటమి ప్రభుత్వంపై చాలా నమ్మకాలు ఏర్పడ్డాయని, రానున్న జడ్పిటిసి ఎన్నికలలో బీటెక్ రవి సతీమణి మా రెడ్డి లతాను ప్రతి ఒక్కరు ఆదరించి గెలిపించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిడ్డకు తల్లిపాలు తప్పనిసరి

**అంగన్ వాడి కేంద్రాల్లో వారోత్సవాలు - ఐసిడిఎస్ సూపర్వైజర్ రాసమ్మ, పార్వతి**



వల్లూరు, మేజర్‌న్యూస్ : పుట్టిన బిడ్డకు తల్లిపాలు తప్పనిసరి అని వాటి ప్రాధాన్యతను తల్లులు తెలుసుకోవాలని అంగన్ వాడి కేంద్రాల సూపర్వైజర్ రాసమ్మ అన్నారు, శుక్రవారం మండల కేంద్రమైన వల్లూరు మెయిన్-2 వెం కటాపురం గ్రామం అంగన్ వాడికేం ద్రాల్లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు, అలాగే వల్లూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో కలిసి తల్లులకు తల్లిపాల ఆవశ్యకతను వివరించినట్లు సూపర్వైజర్ రాసమ్మ, పార్వతి లు తెలిపారు అంగన్ వాడి కేంద్రాల్లో బిడ్డల తల్లులతో సమావేశం నిర్వహించి తల్లిపాల ఆవశ్యకతను తెలియజేశారు, పుట్టిన బిడ్డకు తల్లిపాలు టీకాల పనిచేస్తాయన్నారు, ఈనెల 1వ తేదీ నుంచి ఏడవ తేది వరకు అన్ని అంగన్ వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాల నిర్వహించి బిడ్డల తల్లులకు అవగాహన కల్పిస్తామన్నారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ మమత ఏఎన్ఎం రమాదేవి అంగన్ వాడి కార్యకర్తలు రమాదేవి, ప్రమీల, ఆశా వర్కర్లు హెల్పర్లు చిన్నారుల తల్లులు పాల్గొన్నారు..

# ఉత్సాహంగా సీఎం పర్యటన

**ఘనస్వాగతం పలికిన మంత్రులు, జిల్లా నేతలు, అధికారులు**

**గూడెంచెరువులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ**

**చేనేత కుటుంబంతో ముఖాముఖి..ఆర్థిక పరిస్థితులపై ఆరా**

**ఆటోలో ప్రజావేదికకు చేరుకున్న సీఎం చంద్రబాబు**



కడప బ్యూరో – మేజర్‌న్యూస్

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకరోజు జిల్లా పర్యటన ఉత్సాహంగా సాగింది. శుక్రవారం 12.45 గంటలకు కడప విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక టీడీపీ నేతలు ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయంలో ప్రొద్దుటూరు ఎమ్మెల్యే ఎన్. వరదరాజుల రెడ్డి, కమలాపురం శాసన సభ్యులు పుత్త కృష్ణ చైతన్య రెడ్డి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ తెదేపా నేతలు పుత్తా నరసింహారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, హరిప్రసాద్, సీఎం సురేష్ నాయుడు, శ్రావణ రాజ్ రెడ్డి పలువురు జిల్లా అధికారులు, తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగ తం పలికారు. అనంతరం మ. 12.50కి గంటలకు ప్రత్యేక హెలికాప్టర్ లో జమ్మలమడుగుకు బయలుదేరి వెళ్లారు. జమ్మలమడుగులో జిల్లా ఇన్చార్జి మంత్రిగా వ్యవహరిస్తున్న రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత, రాష్ట్ర రవాణా యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రాష్ట్ర పర్యా టక సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, ప్రభుత్వ విప్, జమ్మలమడుగు శాసనసభ్యులు ఆది నారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనల సలహాదారు పెందుర్తి వెంకటేష్, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, భూపేష్ రెడ్డి, రితేష్ రెడ్డి తదితరులు స్వాగతం పలికారు.

**ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ..**

అక్కడి నుంచి ప్రత్యేక బస్సులో రోడ్డు మార్గాన మ.1.43 గంటలకు జమ్మలమడుగు పర్యటనకు బయలు దేరారు. మండల పరిధిలోని గూడెం చెరువుకు చేరుకున్నారు. ఈసందర్భంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న ప్రజలకు అభివాదం చేస్తూ సీఎం ముందుకు సాగారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ఇంటింటి పంపిణీ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. పెన్షన్ లబ్ధిదారులతో ముఖాముఖిలో మాట్లాడారు. గూడెంచెరువులో వేణు గోపాల్ అనే చేనేత కుటుంబంతో సీఎం మాట్లాడుతూ...వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వెలిగండ్ల మునీంద్ర తాను పెరాలసిస్‌తో బాధపడుతున్నానని తనకు పెన్షన్ మంజూరు చేయాలని సీఎంను అభ్యర్థించగా.. పింఛన్‌ను వెంటనే మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరిని సీఎం చంద్రబాబునాయుడు ఆదేశించారు. దీంతో వారి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

**ఆటోలో ప్రజావేదికకు సీఎం చంద్రబాబు..**



అనంతరం ఆటోలో ప్రజావేదికకు బయలు దేరి మ.2.30 గం.లకు ప్రజా వేదికకు సీఎం చంద్రబాబు చేరుకున్నారు. ఆటో డ్రైవర్‌తో వారి కుటుంబ పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. డబ్బు లు ఇవ్వబోగా డ్రైవర్ సీఎం కాళ్ళకు మొక్కారు. గూడెంచెరువు టిక్కో గృహ సము దాయం వద్ద ఏర్పాటు చేసిన ప్రజావేదికలో పాల్గొన్నారు. ప్రభుత్వ విధానాలను వివరిస్తూనే.. మరోపక్క వైసీపీ అధినేత వైయస్.జగన్‌పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం రోడ్డుమార్గాన సాయంత్రం 4.12 గంటలకు నానుబాల ఎల్లప్ప ఫంక్షన్ హాల్‌లో పార్టీ క్యాడర్ సమావేశానికి సీఎం బాబు హాజరయ్యారు. పార్టీ క్యాడర్ సమావేశం అనంతరం రోడ్డు మార్గాన గండికోట 5.25 గంటలకు చేరుకున్నారు. గండికోటలో వ్యూపాయిం ట్ పరిశీలన అనంతరం స్టేక్ హెూల్డర్స్ మరియు ప్రాజెక్ట్ డెవలపర్స్ సమావే శంలో సీఎం పాల్గొన్నారు.

**సీఎంకు సాదర వీడ్కోలు..**

సమావేశం ముగింపు అనంతరం గండికోటలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుండి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కడప విమానాశ్రయంనకు బయలుదేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, ప్రభుత్వ విప్ మరియు జమ్మలమడుగు శాసన సభ్యులు ఆదినారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్, మైదుకూరు, కమలాపురం శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్, పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, ప్రజా ప్రతినిధులు నాయకులు సాదర వీడ్కోలు పలికారు.

# సీమ అభివృద్ధికి రోడ్ మ్యాప్ !

(మొదటి పేజీ తరువాయి)

కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలోని గూడెంచెరువులో శుక్రవారం సీఎం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో పాల్గొన్నారు. గూడెంచెరువు గ్రామంలో ఉల్సాల అలివేలమ్మ అనే లబ్ధిదారు ఇంటికెళ్లి వితంతు పెన్షన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు అందించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులతో సీఎం కాసేపు ముచ్చటించి సమస్యలు తెలుసుకున్నారు. ఆమె పెద్దకుమారుడు వేణుగోపాల్‌కు చెందిన చేనేత మగ్గాన్ని సీఎం పరిశీలించారు. 1వ తరగతి చదవుతున్న తన ఆరేళ్ల కుమారుడు హర్షవర్ధన్‌కు తల్లికి వందనం కింద లబ్ధి చేకూరిందని వేణుగోపాల్ సీఎంకు తెలిపారు. అనంతరం అలివేలమ్మ చిన్నకుమారుడు, ఆటోడ్రైవర్ జగదీష్‌తో మాట్లాడారు. అదే ఆటోలో సీఎం చంద్రబాబు వేదిక వరకు ప్రయాణించిన ముఖ్యమంత్రి వారి కుటుంబ ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఆటోకార్మికుడికి బాడుగ ఇవ్వగా..చంద్రబాబుకు ఆటోవాలా పాదాభివందనం చేశారు. గూడెంచెరువులో సీఎం చంద్రబాబు పేదలసేవలో ప్రజావేదిక బహిరంగసభలో ప్రసంగించారు. రాయలసీమను రతనాల సీమగా మారుస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకుంటున్నాం. నాడు హంద్రినీవా, గాలేరి నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. తెలుగుగంగ ద్వారా సీమకు నీళ్లిచ్చాకే చెన్నైకి వెళతాయని చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్. హంద్రీనీవా పనులు శరవేగంగా పూర్తి చేస్తున్నాం. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందించే ఈ ప్రాజెక్టుకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చాం. హంద్రీనీవా ప్రాజెక్టుకు ఒక్క ఏడాదినే రూ.3,890 కోట్లు ఖర్చు చేశాం. జూలైలోనే మల్యాల ఎత్తిపోతల నుంచి సీమ జిల్లాలకు నీరు విడుదల చేశాం. ఫేజ్ 2 పనులు త్వరలో పూర్తిచేసి కడప జిల్లాలో 37,500 ఎకరాలకు సాగునీరు అందిస్తాం. గండికోట ప్రాజెక్టు ఎన్టీఆర్ ప్రారంభిస్తే నేను పూర్తి చేశానని ముఖ్యమంత్రి అన్నారు.

**2028 డిసెంబర్ నాటికి స్టీల్‌ప్లాంట్ తొలిదశ పూర్తి..**

రాయలసీమకు పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. కడప స్టీల్‌ప్లాంట్ పనులు ప్రారంభమయ్యాయి. 2028 డిసెంబర్ నాటికి తొలిదశ పనులను పూర్తిచేయాలని స్పష్టంగా ఆదేశాలిచ్చాము. స్టీల్‌ప్లాంట్‌తో జమ్మలమడుగు ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. మంచి కార్యక్రమాన్ని చెడగొట్టడం.. పడగొట్టడం ఈజీ. కానీ నిలబెట్టడమే కష్టం. వైకాపా హయాంలో గత ఐదేళ్ల పాటు విధ్వంసం చేశారు. కేంద్ర పథకాలను నిలిపివేశారు. తల్లికి వందనం హామీని నిలబెట్టుకున్నాం. ఏడుగురు పిల్లలున్నా ఇచ్చాం. ఈనెల 2న శనివారం అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. ఏపీ ప్రభుత్వం రూ.14 వేలు, కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు ఇవ్వ బోతున్నాయని స్పష్టం చేశారు. మొత్తంగా రైతులకు రూ.20 వేలు ఇవ్వ బోతున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. అమెరికాకు గ్రాండ్ క్యాని యన్లా మనకు గండికోట ఉంది. దాన్ని ఆకర్షణీయ ప్రాంతంగా తయారు చేస్తాం. అక్కడ రూ.85కోట్లతో పనులు ప్రారంభిస్తాం. శ్రీకృష్ణదేవరాయల విగ్ర హం ఏర్పాటు చేస్తాం. గతంలో గండికోట ప్రాజెక్టును ఎన్టీఆర్ ప్రారంభిస్తే నేను పూర్తిచేశానని తెలిపారు. 2024 ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పదికి ఏడు సీట్లు గెలిచాం. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పదికి పది సీట్లు గెలిపించేందుకు ఇక్కడి ప్రజలు సిద్ధంగా ఉన్నారు అంటూ సీఎం చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

**సీమ పారిశ్రామికాభివృద్ధికి రోడ్ మ్యాప్**

పారిశ్రామికంగా సీమ అభివృద్ధి కోసం పూర్తిస్థాయి రోడ్ మ్యాప్ తయారు చేశాం. సాగుకు ప్రాధాన్యం ఇస్తూనే పరిశ్రమల రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. ఆటోమొబైల్, స్పేస్, డిఫెన్స్, ఏరోస్పేస్, డ్రోన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను ఈ ప్రాంతంలో నెలకొల్పేలా అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. ఓర్వకల్లు-లేపాక్షి మధ్య ఎలక్ట్రానిక్, డిఫెన్స్, ఏరో స్పేస్ పరిశ్రమలను తెస్తాం. కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్‌ల కోసం రూ.5,000 కోట్లు ఖర్చు చేస్తున్నాం. కర్నూలు, ఓర్వకల్లులో డ్రోన్ సిటీ వస్తే దేశానికి కావాల్సిన డ్రోన్స్ అన్నీ ఇక్కడే తయారవుతాయి. ఆర్ అండ్ బీ రోడ్లన్నీ బాగుచేస్తాం. కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ మాత్రమే కాకుండా రూ.43,604 కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. గ్రీన్ ఎనర్జీలో రూ.44 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం రూ.12,441 కోట్లకు పైగా ఖర్చు చేయగా గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టింది. అవుకు, జీడిపల్లి, మారాల, చెర్లోపల్లి, గండికోట, బ్రహ్మంసాగర్, మైలవరం ప్రాజెక్టులు పూర్తి చేసింది టీడీపీనే. సముద్రంలోకి పోయే నీటిని మనం వాడుకుంటే ఏపీ, తెలంగాణలో కరువు ఉండదు. అదృష్టవశాత్తు రాష్ట్రంలో రిజర్వాయర్లు ఉన్నాయి. వాటిలో నీరు నిల్వ పెట్టుకుంటే సాగుకు ఇబ్బంది ఉండదు. సీమను హార్టికల్చర్ హబ్‌గా తయారుచేసే కార్యక్రమానికి టీడీపీనే శ్రీకారం చుట్టింది. దీని వల్ల రైతుల ఆదాయం పెరుగుతోంది అన్నారు.

**జగన్ అండ్‌కోకు స్ట్రాంగ్ వార్నింగ్..**

ఈ సందర్భంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య జరిగితే మాపై విషం చిమ్మారు. అనేక మాటలు మారుస్తూ నాపై అభాండాలు వేసి అసత్యాలు రాశారు. మహిళా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై అసభ్యంగా మాట్లాడిన వైసీపీ నేత నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మాటలని జగన్ సమర్థిస్తున్నారా అని ప్రశ్నించారు. ప్రసన్నని జగన్ పరామర్శించడం ఏంటనీ ధ్వజమెత్తారు. పార్టీలో ఎవరైనా తప్పు చేస్తే కట్టడి చేయాలి. ఖండించాలని హితవు పలికారు. నల్లపురెడ్డిని మందలించాల్సింది పోయి.. జగన్ ప్రోత్సహిస్తున్నారని దుయ్యబట్టారు. మహిళలపై ఇంకా విరుచుకుపడాలనే అన్నట్లుగా జగన్ వైఖరి ఉందని మండిపడ్డారు. నాయకుడే రెచ్చగొడితే కిందిస్థాయి నేతలు ఇష్టానుసారం మాట్లడరా అని నిలదీశారు సీఎం చంద్రబాబు. జగన్ అండ్ కో ఇలాంటి వ్యక్తులు రాజకీయాలకు అవసరమా? అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. ఏపీలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే తోక కట్‌చేస్తానని హెచ్చరించారు. ఇటీవల బంగారుపాళ్యంలో జగన్ పర్యటన దృశ్యాలను.. నెల్లూరులో ఆయన పర్యటనకు వచ్చినట్లుగా చూపించారని విమర్శించారు. వితండవాదం చేయడంలో వైసీపీ నేతలు ఎప్పుడూ ముందుంటుందని ఆరోపించారు. ప్రతి చోటా డ్రోన్లు పర్యవేక్షిస్తున్నాయని ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే చర్యలు తప్పవు అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

## బద్వేల్ మండల విద్యాశాఖ అధికారి-1 బాధ్యతలు చేపట్టిన మల్లికా

మర్యాదపూర్వకంగా కలిసిన ఉపాధ్యాయులు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నేతలు



బద్వేల్, మేజర్‌న్యూస్: బద్వేల్ మండల విద్యాశాఖ అధికారి-1 గా మల్లిక రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం బద్వేల్ మండల శాఖ తరపున మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికారు. మండల విద్యాశాఖ అధికారి1 గా పదవి బాధ్యతలు శుక్రవారం అనంతరం ఇంచార్జ్ మండల విద్యాశాఖ అధికారిగా-1గా విధులు నిర్వహించి రిలీవ్ అవుతున్న యన్.చెన్నయ్యకి వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఎంఈఓ చెన్నయ్య మాట్లాడుతూ ఇప్పటి వరకు మండల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అందించిన సహకారం మరువలేనిదనీ, ఇదే విధంగా కొత్త ఎఫ్ ఎ సి మండల విద్యాశాఖ అధికారికి ఉపాధ్యాయ సంఘం పూర్తి సహకారం అందిస్తుందని నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నాను అన్నారు.కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఎఫ్ ఎ సి మండల విద్యాశాఖ అధికారి-1 మల్లిక మాట్లాడుతూ విద్యార్థుల శ్రేయస్సు, పాఠ శాలల బలోపేతం మరియు ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కృషి చేస్తాను అని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మండల నాయకులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పదవి బాధ్యతలు చేపట్టిన మండల విద్యాశాఖ అధికారి ఘనంగా శాలవాతో సన్మానించి విద్యార్థుల సంరక్షణ విద్యాభివృద్ధి మీ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర స్వాముల మాస కల్యాణ మహోత్సవ పోస్టర్‌ను విడుదల చేసిన విశ్వబ్రాహ్మణులు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు కడప జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ గోవింద మాంబా సమేత విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల మాస కళ్యాణ మహోత్సవం ఈనెల 6వ తేదీన బ్రహ్మంగారిమఠం నందు కనుల విందుగా జరుగునని కమిటీ వారు తెలిపారు. కడప జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు జగన్మోహన్ ఆచారి, సంఘ నాయకులు నారోజు శ్రీనివాసాచారి, బాల నరసింహచారి, కృష్ణమాచారి, బాణాల వీరాచారి, వెంకట సుబ్బయ్యచారి, వెంకట రమణాచారి తదితర విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి కుల మతాలకు, ప్రాంతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ హాజరై స్వామి కృపకు పాత్రు లగుదురని సంఘ నాయకులు కోరారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : బ్రహ్మంగారిమఠం మండల ప్రజా పరిషత్ చైర్మన్ చిలేకాంపల్లె వీరనారాయణరెడ్డి శుక్రవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయడం జరిగింది.కొన్ని అనివార్య కారణాలవల్ల తాను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డికి, అలాగే జిల్లా అధ్యక్షుడు రవీంద్ర నాథ్ రెడ్డికి రాజీనామా లేఖను పంపడం జరిగింది.వైఎస్ఆర్సిపి క్రమశిక్షణ సంఘం చైర్మన్,మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి కి కూడా రాజీనామా ప్రతిని పంపినట్లు ఆయన తెలియజేశారు. వీరనారాయణరెడ్డి వారి కుటుంబ సభ్యులు గురువారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన విషయం తెలిసిందే.

## ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారుల పెన్షన్స్ పంపిణీ తనిఖీ

మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి..
సంతృప్తిని వ్యక్తం చేసిన పెన్షన్ లబ్ధిదారులు..



**బద్వేల్, మేజర్‌న్యూస్:**బద్వేల్ మున్సిపాలిటీ దూదేకులవీధి సచివాలయం పరిధిలో అధికారులు పెన్షన్ పంపిణీ పంపిణీ చేసేకార్యక్రమన్ని శుక్రవారం తనిఖీ చేసిన బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి . ఈ సందర్భంగా పెన్షన్స్ పంపిణీ సందర్భంలో అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని వారికి ఎలాంటి ఇబ్బందులు గురి చేయకుండా వారి ఇంటి వద్దనే పంపిణీ చేయాలని అధికారులను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పెన్షన్ కార్యక్రమాల్లో ఎలాంటి పురబచ్చులు లేకుండా పెన్షన్ దారులకు ఎలాంటిది ఇబ్బందులకు గురి చేయకుండా సకాలంలోనే వారికి పెన్షన్స్ అందజేయాలని సిబ్బందిని అనంతరం పెన్షన్ లబ్ధిదారులతో ఆయన మాట్లాడుతూ పెన్షన్స్ ఇచ్చేందుకు అధికారులు ఏమైనా మిమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అడిగి ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మిశెట్టికి" కీర్తిరత్న"కలికి తురాయి

హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రచయితకు పురస్కారం



**వల్లూరు, మేజర్‌న్యూస్:** మైదుకూరు పట్టణం సాయినాథపురం కు చెందిన రచయిత, చరిత్రకారుడు బొమ్మిశెట్టి శెట్టి రమేష్‌కు కీర్తి రత్న పురస్కారం హైదరాబాద్ మెగా హెల్పింగ్ ఫౌండేషన్ వారు అందజేయనున్నట్లు రమేష్ శుక్రవారం మీడియాకు తెలిపారు. ఆగస్టు మూడవ తేది హైదరాబాద్ లకిడికపూల్ బిర్లా ఆడిటోరియంలో జరిగే కార్యక్రమంలో రచయిత పురస్కారాన్ని స్వీకరించనున్నట్లు ఆయన చెప్పారు.ఈ సందర్భంగా మీడియాతో రచయిత మాట్లాడుతూ రాసిన ఎన్నో వ్యాసాలు అన్ని ప్రముఖ దినపత్రికలలో ప్రచురితమయ్యాయన్నారు. కరోనా కాలం (2020) నుంచి ఇప్పటికీ ఎన్నో వీర ఘల్లులు, శాసనాలు, శిధిలావస్థలో ఉన్న చారిత్రక కట్టడాలు, ఆలయాల పై పరిశోధనలు విస్తృతంగా చేస్తున్నట్లు తెలిపారు. సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. సాహిత్య, పరిశోధనలపై చేస్తున్న విస్తృతమైన కృషిని హైదరాబాద్ మెగా హెల్పింగ్ ఫౌండేషన్ గుర్తించి ఈ పురస్కారాలు ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు. పురస్కారం రావడం పట్ల కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, సన్నిహితులు, బంధువులు, మైదుకూరు పుర ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## దువ్వూరు మండలానికి 125 కొత్త పింఛన్లు మంజూరు

మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి రమణారెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ఇప్పుడు ఇస్తున్న పింఛన్లు కాకుండా అదనంగా మండలానికి125 వితంతు పింఛన్లు మంజూరయ్యాయి అని మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో నూతనంగా పెన్షన్లను మంజూరు అయినవారికి మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణ రెడ్డి పంపిణీ చేశారు. కొత్తగా 125 పింఛన్లు మంజూరయ్యాయని,ఇవి కాకుండా వృద్ధాప్య వికలాంగులు వితంతువులు అన్ని పింఛన్లు కలిపి మండలంలో 7234 మందికి అందజేస్తున్నారు ప్రతినెల 1 వ తేదీన గ్రామపంచాయతి కార్యదర్శులు సచివాలయం సిబ్బందితో పింఛన్ల పంపిణీ జరుగుతోంది గతంలో భర్తకు పింఛన్ వస్తు మరణించిన వారి స్థానంలో వారి భార్యలకు ఈ పింఛన్లను మంజూరు చేశారు. ఈ పింఛన్లపంపిణీ కార్యక్రమంలో ఆయా గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని పించన్లను పంపిణీ చేశారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, టిడిపినాయకులు గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పింఛన్ ఇప్పించండి మహాప్రభో...



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామపంచాయతీలోని షేక్ నజీర్ ఉన్నిసా వితంతు మహిళ. ఆమె పెన్షన్ ఇప్పించండి మహాప్రభో అంటూ అధికారులను కోరుతున్నారు. ఆమె భర్త చనిపోయి దాదాపు 3 సం॥లు అయిందన్నారు. పింఛన్ ఈ నెలలో వస్తుంది, రేపు నెలలో వస్తుంది అని ఆమెను అధికారులు తిప్పుకుంటున్నారని కన్నీటి పర్యంతం అయ్యారు. కూలి పని చేసుకుని జీవనం సాగిస్తున్నానని ఆమె తెలిపారు. ఈ విషయంపై సచివాలయ ఉద్యోగులకు వివరణ కోరగా పెన్షన్ల లిస్టు లో పేర్లు ఉన్నాయని ప్రభుత్వం నుండి డబ్బులు రావటం లేదని, ఇలాంటివి (వితంతు, వృధాప్య పింఛన్లు) మా పంచాయతీ పరిధిలో దాదాపు 75 మం దికి రావాల్సి ఉందని వారు తెలిపారు. వీటి పైన జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వం తరపున ఇలాంటివారికి పింఛన్లు వచ్చే విధంగా సహాయం చేయగలరని నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## ముత్యపు కవచంలో వాసవిమాత

అర్చకుడు ప్రసాద్ శర్మ నేతృత్వంలో విశేష పూజలు



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో వాసవిమాత ముత్యపు కవచంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రావణమాసం రెండో శుక్రవారం సందర్భంగా అర్చకుడు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో విశేష పూజలు నిర్వహించారు. అలాగే ఆలయంలో అమ్మవారికి ప్రాకారోత్సవం చేశారు. కుంకుమ పూజలు, వాసవి అష్టోత్రాలు, లక్ష్మి అష్టోత్రాలు పటించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ, యువజన సంఘం అధ్యక్షుడు సుబ్బు, ఆలయ నిర్వాహకుడు మిట్టామోహన్, ఆవోపా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు బైరిశెట్టి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన నేతలు



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జమ్మలమడుగు గూడెం చెరువులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ఇంటింటి పంపిణీ కార్యక్రమానికి కడప విమానాశ్రయానికి విచ్చేసిన ఆయనకు టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ రాం గోపాల్ రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి, సీఎం సురేష్ నాయుడు, గోవర్ధన్ రెడ్డి, హరి ప్రసాద్‌లు పుష్ప గుచ్చాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం సీఎం జమ్మలమడుగు నియోజకవర్గానికి తరలి వెళ్లారు.



# పర్యాటక అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

## రాష్ట్రవ్యాప్తంగా వేర్వేరు పర్యాటక ప్రాజెక్టులకు రూ.500 కోట్ల విలువైన ఒప్పందాలు
## గండికోటలో ఏపీ టూరిజం ఇన్వెస్టర్స్ మీట్‌కు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు

**కడప బ్యూరో – మేజర్‌న్యూస్**

పర్యాటకంగా గండికోట అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శుక్రవారం గండికోట వద్ద ఆంధ్రప్రదేశ్ టూరిజం ఇన్వెస్టర్స్ మీట్ కు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గండికోట ప్రాంతాన్ని యాంకర్ హబ్ గా అభివృద్ధి చేస్తున్నట్టు వివరించారు. ప్రకృతి వరప్రసాదంగా ఏర్పడిన గండికోట ప్రాంతం భారత్ గ్రాండ్ కాన్యన్ గా పేరొందిందని అన్నారు. దీంతో పాటు 13 శతాబ్దంలో కాకతీయులు నిర్మించి, ఆ తర్వాత విజయనగర రాజులు పాలించిన ఈ ప్రాంతం చారిత్రక సంపదకు ప్రతిరూపంగా ఉందని స్పష్టం చేశారు. గండికోట ప్రాంతాన్ని సాస్కి కింద రూ.78 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసేందుకు ఈ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అద్భుతమైన పర్యాటక కేంద్రంగా గండికోటను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళికలు చేసిందని ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే పర్యాటకులు బస చేసేలా స్టార్ హోటళ్ల నిర్మాణం చేపడతామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ పర్యాటక ప్రాంతాల్లో 50 వేల హోటల్ గదుల నిర్మాణం చేసేలా కార్యాచరణ చేపట్టామని ముఖ్యమంత్రి వెల్లడించారు. టూరిస్టులను ఆకర్షించేలా గండికోట వద్ద వ్యూపాయింట్ తో పాటు, ఎకో ఫ్రెండ్లీ టెంట్ సిటీ, బోటింగ్ తో పాటు కోట వద్ద లైటింగ్ తదితర మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. ఈ ప్రాజెక్టు సందర్శించిన వారికి మంచి అనుభూతి కలిగేలా రోప్ వే, గ్లాస్ బాటమ్ వాక్ వే, లైట్ అండ్ సౌండ్ షోలను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ ఏడాది చివరి కల్లా టెంట్ సిటీని కూడా ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. గ్రాండ్ కాన్యన్ ను ఆకాశం నుంచి వీక్షించేందుకు హెలిరైడ్స్ కూడా సెప్టెంబరు నుంచి మొదలు అవుతాయన్నారు. హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై తదితర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు కారావాన్ టూరిజం సర్వీసులు కూడా అందుబాటులోకి వస్తాయన్నారు.

**రూ.500 కోట్ల విలువైన ఒప్పందాలు...**

రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో పర్యాటక ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు ఉద్దేశించిన ఒప్పందాలు ముఖ్యమంత్రి సమక్షంలో జరిగాయి. ఈజ్ మై ట్రిప్, హిల్టన్ హోటల్స్ సహా వివిధ సంస్థలు ఏపీ టూరిజం కార్పోరేషన్ తో రూ.500 కోట్ల విలువైన ఒప్పందాలు చేసుకున్నాయి. గండికోటతో పాటు శ్రీశైలం, మంత్రాలయం, తిరుపతి తదితర ప్రాంతాల్లో హోటళ్ల నిర్మాణం, అడ్వెంచర్ స్పోర్ట్స్, హై రోప్, కయాకింగ్, జెట్ స్కీయింగ్ లాంటి ప్రాజెక్టులను




ఏర్పాటు చేసేందుకు వీలుగా ఈ ఒప్పందాలు కుదిరాయి. కేంద్రప్రభుత్వ పథకాలైన సాస్కి, స్వదేశ్ దర్శన్ పథకాల కింద గండికొట, బొర్రా గుహలు, అహోబిలం, నాగార్జున సాగర్ ప్రాంతాల్లో వివిధ టూరిజం ప్రాజెక్టులను సీఎం వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. ఏపీలో అమలు చేస్తున్న టూరిజం పాలసీలో భాగంగా పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా కల్పిస్తున్నామని అపారమైన అవకాశాలను వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి పెట్టుబడి దారులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎకో టూరిజం, అడ్వెంచర్, క్రూయిజ్, వెల్ నెస్, కారావాన్, గోల్ఫ్, హెరిటేజ్, టెంపుల్ టూరిజం ప్రాజెక్టులకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. విశాఖ, అరకు వ్యాలీ, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోటలను 7 యాంకర్ హబ్ లు గా తీర్చిదిద్దుతున్నామని స్పష్టం చేశారు. అలాగే 25 థీమాటిక్ సర్క్యూట్ లను కూడా ప్రకటించామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో హోమ్ స్టేలను కూడా ప్రోత్సహిస్తామని అన్నారు. రాష్ట్రస్థాయిలో 8 పర్యాటక ఈవెంట్లను నిర్వహించటంతో పాటు జిల్లాల వారీగానూ కార్యక్రమాలు, టూరిజం ఫెస్టివల్స్ నిర్వహిస్తామన్నారు. అంతకుముందు గండికోట గ్రాండ్ కాన్యన్ సందర్శించిన ముఖ్యమంత్రి అక్కడే ఉన్న టూరిస్ట్ గైడ్, పర్యాటకులతో కొద్దిసేపు మాట్లాడారు.

# పెన్షన్ల పంపిణీలో మునిసిపల్ ఛైర్మెన్, ధనపాల జగన్ మధ్య తోపులాట

**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు మున్సిపాలిటీ లోని 14వ వార్డులో నూతనముగా మంజూరైన 606 పెన్షన్లను కడప ఇన్చార్జి మంత్రి సవిత ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అధ్యక్షతన పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచూనూరు చంద్ర పాల్గొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున మున్సిపల్ కౌన్సిలర్ గా ఎన్నికైన మాచనూరు చంద్ర తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న పెన్షన్ల కార్యక్రమానికి హాజరుకావటాన్ని ఇష్టపడని మైదుకూరు టిడిపి నాయకులు ధనపాల జగన్ మున్సిపల్ మార్కెట్ చైర్మన్‌ను ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలోనే చెయ్యి మింద వేసి త్రోయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలకు మాచనూరు చంద్ర ఎలా హాజరు అవుతాడని ధనపాల జగన్ జగన్ వర్గీయులు మాచనూరు చంద్రతో వాగ్వాదానికి దిగారు. వెంటనే ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ కల్పించుకొని రౌడీల మాదిరి ప్రవర్తించడం సరికాదని ధన పాల జగను వారించినట్లు సమాచారం. ఏదైనా ఉంటే కూర్చొని మాట్లాడు కోవాలి కానీ ఇలా రచ్చ చేయడం సరికాదని ఎమ్మెల్యే ధనపాల జగన్ పైన మండి పడ్డట్లు సమాచారం.సీఎం కార్యక్రమం ఉందని తర్వాత మాట్లాడతానని ఎమ్మెల్యే ఇద్దరికీ చెప్పి వెళ్లిపోవడం జరిగింది.చివరకు పోలీసుల రంగ ప్రవేశంతో గొడవ సర్దుమణిగింది,మునిసిపల్ ఛైర్మెన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే నన్ను పిలవడం వల్లనే నేను ప్రోటోకాల్ ప్రకారం ప్రభుత్వ కార్యక్రమానికి వెళ్ళా నని అలాంటి నన్ను ధనపాల జగన్ దొబ్బడం జరిగిందని, నేను వైస్సార్సీపీకి రాజీనామా చేసిన తర్వాత నేను టీడీపీ లోకి వెళ్తే తన పలుకుబడి తగ్గిపోతుం దేమోననే అనుమానం అతనికి కలగడం వలనే ఇలా చేయడం జరిగిందేమో నని అన్నారు. ఛైర్మెన్ స్థానంలో నేను ధనపాల జగన్ మీదనే గెలవడం జరిగిందన్నారు.

# పాఠశాలను మా ఊరిలోనే ఉంచినందుకు ధన్యవాదాలు తెలిపిన విద్యార్థులు, గ్రామస్తులు

**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం కుంభగిరి పంచాయతీ పరిధిలోని ఎస్ వెంకటాపురం చెన్నేపల్లి కాలనీలోని ఎంపీపీ పాఠశాల విద్యార్థులను ఏమి వసతులు లేని పాఠశాలలో మోడల్ స్కూల్ పేరిట విద్యార్థులను చేర్చు కోవడంతో ఆ గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ గత నెల రోజులలో సోమవారం రోజున గ్రీవెన్స్ సెల్ జరిగేటప్పుడు కడపలోని కలెక్టర్ ఆఫీస్ వద్ద గ్రామస్తులు పాఠశాల విద్యార్థులతో కలిసి ధర్నా చేపట్టడంతో స్పందించి మా ఊర్లోనే పాఠశాలను ఉంచేందుకు ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి, కడప డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, అట్లూరు మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి లకు పాఠశాల విద్యార్థులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలుపుతూ వారి ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేశారు అనంతరం కోటపాటి నరసింహులు, పిట్టు బాలకృష్ణ, కోటపాటి పెంచలయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ ను విద్యార్థులతో కలిసి గ్రామస్తులు కట్ చేసి థాంక్యూ సీఎం సార్ అంటూ స్వీట్లు తినిపించుకున్నారు అనంతరం చెన్నేపల్లి ఎంపీపీ స్కూల్



కమిటీ చైర్మన్ పిట్టు సుష్మ కుమారి,కోటపాటి ఆదిలక్షుమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు గ్రామస్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఓ ఎస్ డి ఆకుల వెంకటరమణ, రాష్ట్ర విద్యా శాఖ కమిషనర్, రాష్ట్ర జాయింట్ డైరెక్టర్, కడప జిల్లా కలెక్టర్, డీఈవో లకు, ఎంఈఓ లకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# పింఛన్లు పంపిణీ

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని 59వ బూత్ లో కన్వీనర్ సయ్యద్ అన్వర్ భాష ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వృద్ధాప్య, వికలాంగ, వితంతు తదితర పెన్షన్లను దృష్టిలో ఉంచుకొని కచ్చితంగా ఒకటో తేదీన పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు.

# పాలిటెక్నిక్ అడ్మిషన్లు ప్రారంభం

## ప్రిన్సిపాల్ డి.సత్యనారాయణ రెడ్డి



కమలాపురం, మేజర్‌న్యూస్ : గవర్నమెంట్ పాలిటెక్నిక్, కమలాపురంలో ఎలక్ట్రికల్, ఎలెక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ బ్రాంచ్ లో స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయని ప్రిన్సిపాల్ డి సత్యనారాయణ రెడ్డి తెలిపారు, ఇక్కడ పాలిటెక్నిక్ లో ఎలక్ట్రికల్, ఎలెక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ డిప్లొమా కోర్సులో మిగిలిన సీటకు స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయి అన్నారు, పదవ తరగతి ఉత్తీర్ణులు పాలిటెక్నిక్ ర్యాంక్ తో లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చును అని అన్నారు, ఆసక్తి గల విద్యార్థులు తమ దరఖాస్తులను ఆగస్టు 5వ తేది లోపు మీ పదవ తరగతి మార్క్ లిస్ట్, టీసీ, 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికేట్, కుల సర్టిఫికేట్ (అవసరమైతే) ఆదాయ సర్టిఫికేట్ ట్రాన్స్ఫర్ సర్టిఫికేట్ ఒరిజినల్ సర్టిఫికెట్లతో అప్లై చేసుకోవాలి అన్నారు, సంవత్సరనికి ఫీజు రూ. 4,700 ఉంటుందన్నారు, బాలురుకు మరియు బాలికలకు హాస్టల్ సౌకర్యం గవర్నమెంట్ పాలిటెక్నిక్ కమలాపురంలో ఉన్న కాలేజీ హాస్టల్, బీసీ వెల్ఫేర్ హాస్టల్, ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ ద్వారా అందుబాటులో ఉందని, కమలాపురంలో రైలు మరియు ఏపీ ఎస్ ఆర్ టి సి బస్సుల ద్వారా బాగా సౌకర్యంగా ఉందన్నారు, మరిన్ని వివరాలకు ఈ నెంబర్ కు 9010222199 ఫోన్ చేయగలరన్నారు..

# వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంలో వేలం పాట

**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠం నందు వేలం పాటలు నిర్వహించినట్లు పిట్ పర్సన్ శంకర్ బాలాజీ , మేనేజర్ ఈశ్వరయ్య చారి తెలిపారు. ఈ వేలంపాటలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి పార్కు, పార్కు లోపల ఉన్న టూరిజం బిల్డింగ్ ను ఒక సంవత్సరానికి , ఒక లక్ష 5000 రూపాయల వంతున రెండు సంవత్సరాలు పాటు కాలపరిమితి 10-8-2025 నుంచి 9-8-2027 ,వరకు సోమిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన అమర్నాథ్ రెడ్డి హక్కుదారుడు ,వేప మరియు వేప మో దులు కు సరైన పాట రానందున రద్దు చేసినట్లు తెలిపారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన విజయమ్మ, రితీష్ రెడ్డి..!



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం జమ్మలమడుగు నియోజకవర్గానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ బద్వేల్ నియోజకవర్గ ఇంచార్జి రితేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. అనంతరం బద్వేల్ నియోజకవర్గం లో హలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నియోజకవర్గం ఆదుకోవాలని వారు కోరారు దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి కోటమి ప్రభుత్వం లో బద్వేల్ నియోజకవర్గం ప్రత్యేక గుర్తింపు తెచ్చేలా అన్ని విధాల సహాయ సహకా రాలు అందిస్తామని తెలిపినట్లు విశ్వసనీయ సమాచారం.

# 1 నుండి 7వ, తేదీ వరకు తల్లి పాల వారోత్సవాలు

**తల్లిపాల విశిష్టత, విపులీకరించిన ఐ.సి.డి.ఎస్.సూపర్వైజర్ కల్పన**



**పెండ్లిమఱ్రి, మేజర్‌న్యూస్ :** పెండ్లిమఱ్రి మండలం, ఇసుక పల్లి పంచాయతీలో తల్లి పాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న ఐసీడీఎస్ సూపర్వైజర్ కల్పన మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా తల్లిపాల విశిష్టతను తెలియజేయడానికి, తల్లిపాలు ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం ఆగస్టు 1 వ,తేదీ నుండి 7,వ, తేదీ వరకు ఈ తల్లిపాల వారోత్సవాలు జరుపుకుంటారని,దీని ముఖ్య ఉద్దేశం బిడ్డకు తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి,, శిశువులకు ముఖ్యంగా మొదటి ఆరు నెలల పాటు తల్లి పాలు ఇవ్వడం ఎంత ముఖ్యమో తెలియజేయటం పై అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ సందర్భంగా అనేక అవగాహన కార్యక్రమాలు,సమావేశాలు, శిబిరాలు నిర్వహింప బడతాయని పాలు పట్టే తల్లులకు అవసరమైన సహాయం, సలహాలు అందించ బడతాయని, అలాగే తల్లిపాలు పట్టలేని తల్లులకు ప్రత్యామ్నాయ పద్ధతులు కూడా వివరిస్తారని తెలుపుతూ,, ముఖ్యంగా పుట్టిన బిడ్డకు తల్లిపాలు అరగంట లోపు ముఱ్రు పాలు ఇవ్వడం అత్యంత శ్రేష్టమని అది బిడ్డ కు రోగనిరోధక శక్తికి, వారి మేధా శక్తికి ఎంతగానో దోహదపడుతుందని , తల్లిపాలు బిడ్డకు త్వరగా జీర్ణం అవుతాయని,అలాగే బిడ్డకు పాలు పట్టడం వల్ల తల్లికి రొమ్ము క్యాన్సర్ లాంటివి రావని తెలిపారు. కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం.స్వరూప రాణి, అంగన్వాడి పాఠశాల ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

# జడ్పిటిసి ఎలక్షన్స్ స్ట్రాంగ్ రూములు పరిశీలన



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మండలం లో జరిగే జడ్పీటీసీ ఏలేక్షన్స్ సంబంధించి స్ట్రాంగ్ రూమ్ లను శుక్రవారం పులివెందుల సీఐ చాంద్ భాష, ఎమ్మార్వో నజీర్ అహ్మద్ భాషా, ఎంపీడీవో లు సంబంధిత అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎలక్షన్స్ జరుగు సమయాలలో భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించొద్దని హెచ్చరించారు. స్ట్రాంగ్ రూమ్ లోపల, బయట భద్రతా ఏర్పాట్లు పటి ష్టంగా ఉండాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ నిరంతరం కొనసాగుతుండాలని,. ప్రతీ రికార్డులో అన్ని వివరాలను స్పష్టంగా నమోదు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు సెల్ ఫోన్లు రికవరీ

**ఎర్రగుంట్ల రైల్వే ఎస్ఐ సునీల్ కుమార్ రెడ్డి**




**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల రైల్వే పోలీసు వారు రైల్వే స్టేషన్ పరిసరాలలో రైలు నందు పోగొట్టుకున్న సుమారు రూ.53,000 విలువ కలిగిన నాలుగు సెల్ ఫోన్ లను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసినట్లు ఎర్రగుంట్ల రైల్వే ఎస్ఐ సునీల్ కుమార్ రెడ్డి తెలియజేశారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దొంగలను పట్టుకుని వారి వద్ద నుంచి నాలుగు సెల్ ఫోన్లు వీటి విలువ రూ.53000 ఉంటుందని తెలియజేశారు రికవరీ చేసిన సెల్ ఫోన్ లో బాధితులకు బ అందించడం జరిగిందన్నారు.

# ఎర్రగుంట్లలో పందులు కనిపిస్తే..బయటికి తరలిస్తాం

**పందుల పెంపక దారులకు ఇచ్చిన గడువు పూర్తయింది**
**ఎక్కడ పందులు కనిపించినా పట్టుకుని బయటకు తరలిస్తాం**
**ఎర్రగుంట్ల పురపాలక కమిషనర్ శేషఫణి**

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల పురపాలక పరిధిలో పందులు కనిపిస్తే చాలు వాటిని పట్టుకొని బయటికి తరలిస్తామని మున్సిపల్ కమిషనర్ శేషఫణి తెలియజేశారు. శుక్రవారం ఎర్రగుంట్ల పట్టణ పరిధిలో శాంతినగర్, మార్కెట్ యార్డ్ పక్కన , వేంపల్లి రోడ్డు, శ్రీరాముల పేట, క్రాంతి నగర్ పోలీస్ క్వార్టర్స్, ముద్దనూరు రోడ్డు, టిటిడి కళ్యాణ మండపం సమీపంలో సంచరిస్తున్న పందులను మున్సిపల్ సిబ్బంది పట్టుకున్నారన్నారు. పట్టుకున్న పందులను బయటకు తరలిస్తున్నామన్నారు. ఇది వరకే ఎర్రగుంట్ల పట్టణంలో పందుల పెంపకదారులతో సమావేశం నిర్వహించామన్నారు. ఆగస్టు ఒకటో తేదీల్లోగా పందులను పట్టణంలో లేకుండా చేయాలని ఆదేశించామన్నారు. అయితే వారు పట్టించు కోకపోవడంతో ఎర్రగుంట్ల పట్టణంలో సంచరిస్తున్న పందులు అన్నిటిని మునిసిపల్ సిబ్బంది పట్టుకుని వాటిని బయటకు తరలిస్తున్నామన్నారు. ఈ విషయంలో ఉపేక్షించే లేదన్నారు. ప్రజల ఆరోగ్యం పై ప్రభావం చూపే పందులను ఎర్రగుంట్ల పట్టణం లేకుండా చేస్తామన్నారు. శుక్రవారం రోజు సుమారు 300కు పైగా



పందులు పట్టుకున్నట్లు ఆయన తెలియజేశారు. ఇంకా పట్టణంలో పందులు ఎక్కడైనా సంచరిస్తూ ఉంటే వాటిని పట్టుకుంటామన్నారు. ఇప్పటికైనా పందుల పెంపకదారులు ఎర్రగుంట్లలో పందులు లేకుండా చూసుకోవాలని హెచ్చరించారు.

# తల్లి ముఱ్రుపాలు బిడ్డకు మొదటి టీకా

**పుట్టిన గంటలో బిడ్డకు తల్లిపాలు త్రాగించాలి**
**ఘనంగా తల్లిపాల వారోత్సవాలు**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుడిపల్లి 2 అంగనవాడి సెంటర్లో ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి ఏఎన్ఎం నాగమణి మహిళా పోలీసులు హరితల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహిస్తూ తల్లి ముఱ్రుపాలు బిడ్డకు మొదటి టీకా అని,పుట్టిన గంటలు బిడ్డకు తల్లిపాలు త్రాగించాలని గర్భిణీలకు సూచనలు సలహాలు అందించారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ శిశువు పుట్టిన దగ్గర నుంచి రెండేళ్ల వయస్సు వచ్చే వరకు తల్లిపాలు పట్టించాలన్నారు. తల్లిపాలు బిడ్డ మానసిక, శారీరకంగా ఎదుగులకు ఉపయోగపడతాయన్నారు. చాలా మంది తల్లులు పిల్లలకు తేనె, నీళ్లు వంటివి పడుతుంటారని, అలా చేయడం వల్ల బిడ్డ అనారోగ్యానికి గురవుతారన్నారు. ఏడవ నెల నుంచి బిడ్డకు అనుబంధ పోషకాహారాన్ని అందించాలని, పిల్లల్లో వ్యాధినిరోధకశక్తి పెరగడానికి తల్లిపాలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది. గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలు ఈ ప్రభుత్వానికే సాధ్యం

**పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్య దర్శులు గోవర్ధన్, హరి ప్రసాద్**



**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** ప్రజా సంక్షేమ పథకాల అమలు కూటమి ప్రభుత్వానికే సాధ్యమని, ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడమే లక్ష్యమని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్య దర్శులు గోవర్ధన్ రెడ్డి, హరి ప్రసాద్ లు పేర్కొన్నారు. నగరంలోని 19, 20, 21 డివిజన్లో శుక్రవారం పెన్షన్ దారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధులకు, దివ్యాంగులకు, దీర్ఘకాలిక వ్యాధులతో మంచానికి పరిమితమై వారికి చేయూతనందిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల 1వ తారీకు నే పెన్షన్ అందిస్తున్నారని చెప్పారు. ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజా సంక్షేమ పాలన దిశగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని అన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ అమలు చేయడం జరుగుతుం దన్నారు.కార్యక్రమంలో సుబ్బరాయుడు,వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికలో పోటీ చేస్తున్నాం : బిటెక్ రవి

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల ఇంచార్జ్ రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి )స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మామాట్లాడుతు జడ్పిటిసి స్థానానికి శుక్రవారం మధ్యాహ్నం 1:28 నిమిషాలకు తన సతీమణి లతా రెడ్డి మరియు తమ్ముడు జయభరత్ రెడ్డి నామినేషన్ వేయనున్నారు.ఈ ఎన్నిక తెలుగుదేశం పార్టీ బలోపితానికి ఎంతో తోడ్పడుతుంది,పులివెందులలో ఏ చిన్న అవకాశం వచ్చినా కూడా తెలుగుదేశం పార్టీ సద్వినియోగం చేసుకుంటుందని,కూటమి ప్రభుత్వం అధికారం ఏర్పడినప్పుడు నుంచి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించిందని, పింఛన్లు మూడు వేల రూపాయల పెంపు, రైతులకు డ్రిప్ పైపులు,ఆగస్టు రెండో తేదీన అన్నదాత సుఖీభవ ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సులు కూడా అందుబాటులోకి తెస్తుంది ఇక్కడ గెలిచి ముఖ్యమంత్రి చంద్రబాబుకి కానుకగా ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో



టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరిసర ప్రాంతాలుపరిశుభ్రత పాటించినప్పుడే సంపూర్ణ ఆరోగ్య వంతులుగా జీవించు గలుగుతాం

## సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** పరిసర ప్రాంతాలుపరిశుభ్రత పాటించినప్పుడే సంపూర్ణ ఆరోగ్య వంతులుగా జీవిస్తారుఅని పరిసరాలను శుభ్రంగా పెట్టుకుంటే, సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చు అని సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి తెలిపారు.బద్వేల్ మండలంలోని బయనపల్లె లో శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు అందులో భాగంగా ఆయన మాట్లాడుతూ ఇంటి సమీపంలోని మురికి కాలువలలో మురికి నీరు నిలువ ఉండడం వల్ల వల్ల అనారోగ్యం పాలవుతారు అన్నారు. అదేవిధంగాబయట తిండి పదార్థాలను తగ్గించటం, కూల్డ్రింక్స్ బదులు టెంకాయ నీళ్లు, మజ్జిగ తీసుకోవడం, కాచి వడకట్టిన నీటిని త్రాగటం, దోమలను పూర్తిగా నివారించడం లాంటి విషయాలను ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ %ణమీూ% (జిల్లా మలేరియా అధికారి) ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలను చేయడం జరుగుతుందన్నారు. ప్రతి శుక్రవారం ఇంటిలో తొట్లు,



పరిసరాలను శుభ్రం చేసుకోవాలన్నారు. జ్వరం వచ్చిన వెంటనే ప్రభుత్వం ఆసుపత్రులలో వైద్యం చేయించుకోవాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రిలకు పోయి వేల రూపాయలు పోగొట్టుకోవద్దన్నారు. దోమల నివారణకు ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, ఏఎన్ఎంలు అఖిలభాను, గంగాదేవి, హెడ్మాస్టర్ రేచల్ రాణి, ఆశ, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంజీ స్టడీ హాల్ విద్యార్థులు 22 మంది పోలీస్ ఉద్యోగాలకు ఎంపిక




**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** నగరంలోని బాలాజీనగర్ లో ఉన్న మేరా యువ భారత్( నెహ్రూ యువ కేంద్ర) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాత్మా గాంధీ స్టడీ హాల్ లో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయిన 22 మంది విద్యార్థులు పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని మై భారత్ జిల్లా యువ అధికారి బి. ప్రదీప్ కుమార్ ఒక ప్రకటన తెలిపారు.గత రెండు సంవత్సరాల క్రితం అప్పటి నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కె. మణికంఠ, కడప మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ లు మహాత్మా గాంధీ స్టడీ హాల్ ను పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న యువత కోసం ప్రారంభించారని తెలిపారు. ఇక్కడ 30 మంది యువత పోటీ పరీక్షలకు చదువుకొని సిద్ధపడే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి ఒక్కరికి ఒక క్యాబిన్ చొప్పున అందుబాటులో ఉన్నాయన్నారు.ఉచిత వైఫై సౌకర్యంతో పాటు దినపత్రికలు ,జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్ తదితర పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కేవలం నెలకు రూ. 500.లు నామమాత్ర ఫీజు మాత్రమే విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కూడా స్టడీ హాల్లో పోటీ పరీక్షలకు సిద్ధపడుతున్న యువతీయువకులు ఉన్నారని చెప్పారు.స్టడీ హాల్ కు వచ్చి చదువుకోవాలన్న ఆసక్తి ఉన్నవారు మై భారత్ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన కోరారు. కాగా పోలీస్ కానిస్టేబుల్ పరీక్షల్లో ఎంపికైన అభ్యర్థులకు ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

# మంత్రి దుర్గేష్‌ను కలిసిన ప్రొద్దుటూరు బలిజ సంఘం నాయకులు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు గండికోట పర్యటన లో భాగంగా ఆయనతో పాటు విచ్చేసిన పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రొద్దుటూరు కు వచ్చిన సందర్భంగా ప్రొద్దుటూరు పట్టణ బలిజ సంఘం పెద్దలు వారిని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణ దేవరాయల వారి జయంతి వేడుకలు ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో చేయాలని మరియూ గండికోటలో శ్రీ కృష్ణ దేవరాయల వారి 100 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని విన్నవించారు. అందుకు కందుల దుర్గేష్ ఆగస్టు 6వ తేదీన జరిగే క్యాబినెట్ సమావేశంలో ఈ విషయాన్ని ప్రస్తావించి ఖచ్చితంగా ఆమోదించేలా చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ బలిజ సంఘం అధ్యక్షుడు మంచి రాజా, గౌరవాధ్యక్షులు గుమ్మట మయ్య, సెక్రటరీ జయ శంకర్, ఉపాధ్యక్షులు ఘంటశాల వెంకటేశ్వర్లు, తుపాకుల చంద్రమౌళి, తాల్లమాపురం శివ, జాయింట్ సెక్రటరీ చంద్ర శేఖర్, రిటైర్డ్ ఎస్సై శంకర్, సంఘ సభ్యులు తోట చంద్ర శేఖర్, విశ్వనాథ్, యాజ్ఞ, తోట విజయ్, మెడికల్ సురేష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సి కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ

## టిడిపి ఎస్సీ సెల్ తొండూరు మండల అధ్యక్షులు మిద్దె.మురళి



**తొండూరు మేజర్‌న్యూస్ :** పులివెందుల టిడిపి ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) ఆదేశాల మేరకు శుక్రవారం నాడు మడూరు గ్రామం ఎస్సి కాలనీలో టిడిపి ఎస్సీ సెల్ తొండూరు మండల అధ్యక్షులు మిద్దె.మురళి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మిద్దె మురళి మాట్లాడుతూ తొండూరు మండల పరిశీలకులు మా రెడ్డి జయభరత్ రెడ్డి తొండూరు మండల అధ్యక్షులు వెన్నపూస శివ మోహన్ రెడ్డి ఆదేశాల లో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది పింఛన్ తీసుకుంటున్న ప్రతి ఒక్కరు చాలా సంతోషంగా ఉన్నారు గవర్నమెంట్ ఉద్యోగస్తులుగా పనిచేస్తున్న వారికైనా జీతాలు కొంచెం లేటుగా పడతాయేమో గాని పింఛన్ తీసుకుంటున్న వారికి మాత్రం కచ్చితంగా ఒకటి వ తేదీనే పింఛన్ ఇస్తున్న చంద్రబాబునాయుడు కి వృద్ధాప్య పింఛన్ తీసుకుంటున్నవారు కృతజ్ఞతలు తెలిపారు. ఒక నెల 1వ తేదీ ఆదివారం వస్తే గనుక ముందు రోజు 31వ తారీకు శనివారమే ఇస్తున్నారు అని ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మడూరు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# స్వాతి నక్షత్రం సందర్భంగా పూజలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** శ్రీమహా విష్ణువుల వారి అవతారాలలో ఒకటైన నరసింహ స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా పట్టణంలోని సత్య నారాయణ స్వామి వారి దేవస్థానం లోని సుదర్శన నరసింహ స్వామి వారికి ప్రత్యేక గో క్షీర, పంచామృత అభిషే కాలు, పుష్పాలంకరణ, పూజలు నిర్వ హించారు. పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులకు తీర్థప్ర సాదాలు అందజేశారు.

## శ్రావణ శుక్రవారం పూజలు

అదేవిదంగా ఆలయంలోని చాముం డేశ్వరి అమ్మవారికి శ్రావణ శుక్రవారం సందర్భంగా విశేష అలంకరణ పూజలు నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# గ్రామాల్లో కొత్త పింఛన్ల సంబరాలు

## మండలానికి 79 పింఛన్లమంజూరు



**రాజుపాళెం,మేజర్‌న్యూస్ :** ఇప్పుడు ఇస్తున్న పింఛన్లు కాకుండా అదనంగా రాజుపాళెం మండలానికి 79 వితంతు పింఛన్లు మంజూర య్యాయి ఇవి కాకుండావృద్ధాప్య వికలాంగులు వితంతువులు అన్ని పింఛన్లు కలిపి మండలంలో 4588 మందికి అందజేస్తున్నారు ప్రతినెల 1 వ తేదీన గ్రామపంచాయతి కార్యదర్శులు సచివా లయం సిబ్బందితో పింఛన్ల పంపిణీ జరుగుతోంది గతంలో భర్తకు పింఛన్ వస్తు మరణించిన వారి స్థానంలో వారి భార్యలకు ఈ పింఛన్లను మంజూరు చేశారు ఈ పింఛన్లపంపిణీ కార్యక్రమంలో ఆయా గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని పించన్లను పంపిణీ చేశారు.

# శ్రీ చక్ర సహిత అమ్మవారికి విశేష పూజలు

## ప్రత్యేక అలంకారంలో మహాలక్ష్మి అమ్మవారు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలో నూతన ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల శ్రీ చక్ర సహిత మహాలక్ష్మి ఆలఆలయంలో శ్రావణ శుక్రవారం పురస్క రించుకొని అమ్మ వారికి విశేష పూజ కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వ ర్యంలో సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మాల్లో భాగంగా శుక్రవారం శ్రావణ మాస పురస్కరిం చుకొని తెల్లవారు జామున నుండి అమ్మ వారికి పంచా మృతాభిషేకం, సహ స్రనామార్చన, లలిత సహ స్రనామం, గాయత్రి మంత్రో చ్ఛరణం కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాల అనంతరం అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు తూగుట్ల మధు మాట్లాడుతూ ఎంతో మహిమగల శ్రీ చక్ర సహిత మహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి ప్రతి శుక్రవారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తమ మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని, ఈ శ్రావణ మాసంలో రానున్న వరలక్ష్మి వ్రత పూజా కార్యక్రమాలను ప్రతి సంవత్సరం లాగా యధావిధిగా అమ్మవారి అనుగ్రహ ఆశీస్సులతో అత్యంత శోభాయ మానంగా నిర్వహించడం జరుగుతుందని, అదే రోజు అన్నదాన కార్యక్రమాలు గ్రామోత్సవం పెద్ద సంఖ్యలో నిర్వహించడం జరుగుతో ందన్నారు. ఈ శ్రావణమాసంలో శుక్రవారలు అమ్మవారికి ప్రత్యేక పూజ నైవేద్యాలు నిర్వ హించడం జరుగుతోందన్నారు. వరలక్ష్మి వ్రతం రోజు నిర్వహించబోవు వ్రత పూజ కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ ఆహ్వానితులేని పిలుపునిచ్చారు. అనం తరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముర్రుపాలు బిడ్డకు శ్రేయస్కరం

## - మండలంలో తల్లిపాల వారోత్సవాలు

## - ఐసిడిఎస్ సూపర్వైజర్‌లు వరలక్ష్మి,సౌజన్య



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ముర్రుపాలు పుట్టిన బిడ్డ నుంచి 3 సంవత్సరల వరకు బిడ్డకు శ్రేయస్క్రమని ఐసిడిఎస్ సూపర్వైజర్లు వరలక్ష్మి,సౌజన్య లు పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల భాగంగా దువ్వూరు మండలం గుడిపాడు సెక్టార్ లోని చింతకుంట 2 అంగన్వాడి కేంద్రంలో, అలాగే మండల కేంద్రమైన దువ్వూరులోని 7 అంగన్వాడి కేంద్రం నందు తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దువ్వూరు సెక్టార్ సూపర్వైజర్ వరలక్ష్మి, గుడిపాడు సెక్టార్ సూపర్వైజర్ సౌజన్య లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము ఆగస్టు 1వ తేదీ నుండి7 తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు జరుపుకుంటాము బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించాలి. పుట్టిన బిడ్డకు ముర్రు పాలు మొదటి టీకా, బిడ్డకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి, బిడ్డకు ఏడవ నెల నుండి తల్లిపాలతో పాటు అదనపు ఆహారాన్ని కూడా అంది ంచాలి.తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి ,ఎదుగుదలకు , వ్యాధినిరోధక శక్తికి దోహ దపడతాయి తెలిపారు.ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు, తల్లులు,ఏఎన్ఎంలు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు పెన్షన్ పంపిణీ చేస్తున్న టిడిపి మండల యువ నాయకులు కానాల మల్లికార్జునరెడ్డి



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రతినెల 1 వ తేదీన ఇంటి దగ్గరే పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని మైదుకూరు నియోజకవర్గ శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి సూచన మేరకు రేకులకుంట పంచాయతీ లోని డి.అగ్రహారం గ్రామంలో టిడిపి మండల యువ నాయకులు కానాల మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో, సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు ఇల్లూరి ఓబులరెడ్డి,ఇల్లూరి లక్ష్మీరెడ్డి ,పుట్టల శివ తదితరులు పాల్గొనడం జరిగింది.

## సంక్షేమ పథకాలను అమలు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

పెన్షన్లు పంపిణీ చేస్తున్న టిడిపి మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** సంక్షేమ పథకాలు అమలు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మైదుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ సూచనల మేరకు బ్రహ్మంగారిమఠం మండల టీడీపీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మల్లేపల్లి పంచాయతీ చెంచయగారి పల్లె గ్రామంలో వృద్ధులకు , వికలాంగులకు , వితంతువులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ నెంబర్ 251 కన్వీనర్ లిలిమల నాగయ్య మరియు సచివాలయ సిబ్బంది నాయకులు పాల్గొనడం జరిగింది.

## క్రిస్టియన్ లైన్ 2 అంగన్వాడీ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల 3 సెక్టార్ లోని క్రిస్టియన్ లైన్ 2 అంగన్వాడీ సెంటర్ లో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమం లో భాగంగా ప్రాజెక్ట్ సీడీపీఓ మేడం సునీత మేడం గారు మాట్లాడుతూ తల్లిపాలు శిశువు ఆరోగ్యానికి అమృతం వంటివని, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని, అప్పుడే పుట్టిన శిశువు కి ముర్రు పాలు మొదటి టీకా తో సమానం అని, అలాగే శిశువు కి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే త్రాగించాలని, డబ్బాపాలు త్రాగించరాదని, బరువు తక్కువగా పుట్టిన పిల్లలు తల్లిపాలు సరిగా త్రాగలేరని, అటువంటి పిల్లలకు తల్లిపాలు త్రాగించుడానికి తీసుకోవలసిన జాగ్రత్త లు, తల్లిపాల ప్రాముఖ్యత గురించి, తల్లిపాలు త్రాగించడం వల్ల బిడ్డ ఆరోగ్యం తో పాటుగా గర్భాశయ, బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా తల్లులు ఆరోగ్యం గా ఉండగలరు. అలాగే డబ్బా పాలు త్రాగే పిల్లలలో కంటే తల్లిపాలు త్రాగే పిల్లలలో ప్రజ్ఞా స్థాయి ఎక్కువగా ఉంటుంది అని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సెక్టార్ సూపెర్వైసోర్ హేమలత, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్స్, ఆశ, తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పట్లలో పంట నమోదును పరిశీలించిన ఏ డి ఏ, ప్రభాకర్ రెడ్డి

మండల వ్యవసాయ అధికారి రమేష్



**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని ఇప్పట్ల గ్రామంలో పంట నమోదు కార్యక్రమాన్ని ఎ డి ఏ, ప్రభాకర్ రెడ్డి, మరియు లింగాల మండల వ్యవసాయ అధికారి రమేష్ తో కలిసి పంట పొలాలను వారు పరిశీలించారు. ఏ డి ఏ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ 2025 ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన ప్రతి పంట కూడా సర్వే నంబర్ వారిగా పంట నమోదు చేయాలని అలాగే రోజు వారి ప్రణాళిక ప్రకారం పంట నమోదు పూర్తి చేయాలని సిబ్బందికి అయన సూచించారు.మండల వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ మండల, డివిజన్, జిల్లా మరియు రాష్ట్ర అధికారులచే పంట నమోదు ప్రక్రియ తనిఖీ చేస్తారని, ఏవిధమైన వ్యత్యాసలు గమనించిన సంబంధిత సిబ్బంది పై తగిన చర్యలు తీసుకొం టారని అయన సిబ్బందికి తెలిపారు.ఈ క్రాప్ బుకింగ్ డేటా ఆధారంగానే పంటల భీమా, పంట నష్ట పరిహారం, సున్నా వడ్డీ పంట రుణాలు వంటి రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయబడతాయని అయన తెలిపారు. ఈ క్రాప్ బుకింగ్ యాప్ లో కొత్తగా సర్వే నెంబరు సరిహద్దు లు చేరుకున్న తర్వాత మాత్రమే కెమెరా ఓపెన్ అవుతుందని, జియో కోఆర్డినేట్స్ ఆధారంగా పంట నమోదు జరుగుతుందని వారికి తెలిపారు. పంట సాగు చేసిన రైతులందరు తప్పనిసరిగా మీ గ్రామ రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేయించు కోవాలని రైతులకు తెలిపారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది ప్రసన్న, మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు పరికరాల కోసం శిబిరానికి హాజరవ్వండి

ఇంచార్జి ఎంపీడీవో గంగాదేవి

**చెన్నూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని చెన్నూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 3న ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 వరకు సామాజిక న్యాయ,సాధికారత మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వము వారి సౌజన్యంతో కృత్రిమ అవయవాల తయారీ సంస్థ అలింకో ద్వారా అవసరత కలిగిన దివ్యాంగులను పరీక్షించి సహాయ పరికరాలు అందించేందుకు ఎంపిక కొరకు ప్రత్యేక గుర్తింపు శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని చెన్నూరు ఇంచార్జి ఎంపీడీవో పి.గంగాదేవి ఓ ప్రకటనలో తెలిపారు. శిబిరాన్ని మండలంలోని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు .శిబిరానికి వచ్చేటప్పుడు ఆధార్ కార్డు,యుడిఐడి కార్డు రసీదు,సదరం వైద్య ధృవీకరణ పత్రము,రేషన్ కార్డు లేదా ఆధార్ ధ్రువీకరణ పత్రాలతో పాటు రెండు ఫోటోలు, మొబైల్ నెంబర్ తీసుకుని రావాలన్నారు. ఈ శిబిరంలో దివ్యాంగులకు ఏ పరికరం అవసరమో గుర్తించడం జరుగుతుందన్నారు.ఈ శిబిరంలో అప్పటికప్పుడు సహాయ పరికరములు ఇవ్వబడదని తెలిపారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్ ప్రారంభం

ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. శివ శంకర్




**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో తక్షణ ప్రవేశాలు ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ శివశంకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా పత్రికాముఖంగా తెలియజేస్తూ పాలిసెట్ ద్వారా భర్తీ కాలేని సీట్లను ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. శివ శంకర్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రవేశాల ద్వారా భర్తీ చేస్తున్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులు, పాలిసెట్ ర్యాంక్ ఉన్నవారు లేకపోయినా కూడా స్పాట్ అడ్మిషన్ కోసం అర్హులు. ఆసక్తి ఉన్నవారు తక్షణమే కళాశాల కార్యాలయంలో సంబంధిత పత్రాలతో సంప్రదించాలి. అడ్మిషన్ ప్రక్రియ మొదటి వచ్చినవారికి ప్రాధాన్యత ప్రాతిపదికన ఉంటుంది. మరిన్ని వివరాలకు 9010 222 184 నంబరుకు సంప్రదించవలెనని తెలియజేశారు.

## మాజీ ఎమ్మెల్యే రాచమల్లుకు కృతజ్ఞతలు తెలిపిన మండల వైసీపీ బిసి అధ్యక్షులు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ఇటీవల వై.యస్.ఆర్.సి.పి కేంద్ర కార్యాలయం ప్రకటించిన పదవులలో భాగంగా ప్రొద్దుటూరు నియోజకవర్గం ప్రొద్దుటూరు మండలం సోములవారిపల్లె పంచాయతీకి చెందిన ఉమ్మడిశెట్టి సుబ్బయ్య (సెల్ సుబ్బయ్య) ను ప్రొద్దుటూరు మండలం బిసి అధ్యక్షులుగా నియమించినందుకు శుక్రవారం ప్రొద్దుటూరు మాజీ శాసనసభ్యులు రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డిని కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మండల అధ్యక్షుడు సాన బోయిన శేఖర్ యాదవ్, సోముల వారి పల్లె పంచాయతీ మాజీ సర్పంచ్ గోపిరెడ్డి రమణయ్య, ప్రొద్దుటూరు మండల పార్టీ ప్రెసిడెంట్ మార్తల ఓబుల్ రెడ్డి, మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు అక్బర్ భాషా, జిల్లా ప్రచార కమిటీ ఉపాధ్యక్షులు గోటూరు వెంకటేష్, నూతనంగా పార్టీ పదవులు పొందిన వై.యస్.ఆర్.సి.పి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కడప విమానాశ్రయంలో సీఎంకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** కడప విమానాశ్రయంలో సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి స్వాగతం పలికారు. శుక్రవారం జమ్మలమడుగు మండలం గూడెంచెరువు గ్రామంలో జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కడప విమానాశ్రయంలో కలిసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని, ధైర్యంగా ఉండాలని తెలిపారు.

## స్పందించిన ఆర్టీసీ అధికారులు

సూర్య దినపత్రిక వార్త కథనానికి స్పందన



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలో నూతన బస్టాండ్ గ్యారేజ్ ప్రాంగణంలో మంచినీటి వాటర్ ప్లాంట్ మరమ్మత్తులకు నోచుకోలేదని కండక్టర్లు డ్రైవర్లు కలిసి గురువారం సూర్య దినపత్రిక లో తెలిపిన వార్తకు స్పందన కలిగి ఆర్టీసీ అధికారులు తక్షణమే మరమ్మత్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా కండక్టర్లు డ్రైవర్లు మాట్లాడుతూ ఆర్టీసీ గ్యారేజ్ లో ఏర్పడిన మంచినీటి సమస్యను ఆర్టీసీ అధికారులు తక్షణమే స్పందించి మరమ్మత్తులు నిర్వహించారని, ఇప్పుడు ప్రతి ఒక్కరు మంచినీటికి ఎటువంటి ఇబ్బందులు లేవు అని, ఆర్టీసీ అధికార సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, అదేవిధంగా పత్రిక విలేకరుల సోదరులకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కండక్టర్లు డ్రైవర్లు తదితరులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఫ్యాక్టరీ దుమ్ము నుంచి మమ్మల్ని కాపాడండి

## 17వ వార్డులో ఇంటింటికి తిరిగి ఫ్యాక్టరీ నుంచి వస్తున్న దుమ్ముతో పడుతున్న ఇబ్బందులపై ప్రజలతో ముఖాముఖి

## వైఎస్ఆర్సిపి 17 వార్డ్ కౌన్సిలర్ ఎన్నికలరెడ్డి ఆవేదన

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల పురపాలక పరిధిలో ఉన్న ఐసిఎల్ (అల్ట్రాటెక్) ఫ్యాక్టరీ నుంచి విపరీతంగా సిమెంట్ దుమ్ము తోపాటు వస్తుండడంతో దానివల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆ దుమ్ము, నుంచి మా వార్డు ప్రజలను మమ్మల్ని కాపాడాలంటూ వైఎస్ఆర్సిపి 17వ వార్డు కౌన్సిలర్ ఎరికల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం 17వ వార్డులో ఈ దుమ్ము, పై యుద్ధం ప్రకటించాడు. ఇంటింటికి తిరిగి ఫ్యాక్టరీ నుంచి వస్తున్న దుమ్ము, తో ప్రజలు పడుతున్న ఇబ్బందులను వారి ద్వారానే తెలుసుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రగుంట్ల పట్టణంలో ఐసిఎల్ (అల్ట్రాటెక్) ఫ్యాక్టరీ నుంచి ప్రతి రోజు విపరీతంగా సిమెంటు దుమ్ము వస్తుందన్నారు. అలాగే సమీపంలో నుంచి రావడంతో ఇళ్లల్లో సామగ్రిపై పడి ఆహార పదార్థాలపై పడి కలుస్తమవుతున్నాయన్నారు. వీటిని తినడం వల్ల ప్రజల అనారోగ్యాలు పాలవుతున్నారన్నారు. అంతేకాక వీటి వల్ల ప్రజలకు అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని అన్నారు. ఇప్పటి వరకు ఈ దుమ్ము, నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన వాపో యారు. దుమ్మును నివారించాలని అల్ట్రాటెక్ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తే వారు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రజల అనారోగ్యానికి కారణమవుతున్న దుమ్ము, పూర్తిగా నివారించాలన్నారు. లేకపోతే ప్రజల పక్షాన పార్టీలకు అతీతంగా ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ఆయన తెలియజేశారు. ఇంటింటికి



వెళ్లి వీటి వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నాడు. వీటి వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామని ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నామని వారు చెపుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ఫ్యాక్టరీ యాజమాన్యం స్పందించి దుమ్ము నివారణ పై చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ప్రజలు అనేక ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. అందుకే ప్రజలందరూ ఏకమై పార్టీలకతీతంగా ఫ్యాక్టరీ ఎదుట ఆందోళన కార్యక్రమాలను చేపట్టడానికి శ్రీకారం చుట్టబోయే అవకాశం ఉందన్నారు. ఫ్యాక్టరీ వారు స్పందించకపోతే భవిష్యత్తులో ప్రజల మనుగడ ఉండదని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

# ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు యత్నం... అడ్డుకొని హెచ్చరిక బోర్డు నాటిన రెవెన్యూ అధికారులు

## ప్రభుత్వ భూమిని ఆక్రమించాలని చూస్తే కఠిన చర్యలు తప్పవు - బద్వేల్ రెవెన్యూ అధికారి ఉదయ భాస్కర్ రాజు

**బద్వేల్ రూరల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మండలం పుట్టాయపల్లి రెవిన్యూ గ్రామం లో సర్వే నెం. 353,354 358ఎ ప్రభుత్వ భూమిని సుమారు 30 ఎకరాలు కబ్జా కు గురవుతున్న విషయం తెలుసుకున్న బద్వేల్ రెవెన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిలోకి ఎవరు ప్రవేశించరాదని శుక్రవారం హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. వివరాల్లోకి వెళితే బద్వేల్ మండలం పుటాయపల్లె గ్రామంలో బద్వేల్ మాజీ జెడ్పిటిసి సభ్యురాలు బీరం శిరీష తండ్రి బీరం జయరామిరెడ్డి కి 30 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు చదును చేస్తున్న విషయం రెవెన్యూ అధికారుల దృష్టికి రావడంతో వెంటనే స్పందించి బద్వేల్ మండల రెవెన్యూ అధికారి ఉదయ భాస్కర్ రాజుఆదేశాల మేరకు గ్రామాన్ని సందర్శించి పనులు చేపట్టిన స్థలం ప్రభుత్వ భూమిగా గుర్తించి ఇక్కడ ఎలాంటి పనులు చేపట్టరాదని అలా చేపట్టితే వారిపై రెవెన్యూ ఆక్టివ్ ప్రకారంకఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు అనంతరం ప్రభుత్వ భూమిలోకి ఎవరు ప్రవేశించకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు ప్రభుత్వ భూమిని ఆక్రమించకుండా స్పందించి




చర్యలు చేపట్టిన రెవెన్యూ అధికారులకు ప్రజలు అభినందనలు తెలిపారు.

# సమాచార హక్కు చట్టంపై విద్యార్థులకు అవగాహన పోటీలు

## విజేతలకు బహుమతులు

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** సమాచార హక్కు చట్టంపై విద్యార్థి దశలో అవగాహన వల్ల భవిష్యత్తులో ప్రయోజనకరమని ప్రిన్సిపల్ డాక్టర్ వేముల సలీం భాష, ఆర్.టి.ఐ పరిశోధకులు యోగి వేమన విశ్వవిద్యాలయం జర్నలిజం శాఖ అధ్యాపకులు డా. తుమ్మలూరు సురేష్ బాబు పేర్కొన్నారు. ఎస్ కే ఆర్ అండ్ ఎస్ కే ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (%రా%), కడపలో నోడల్ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం-2005 పై ఇంటర్-కళాశాల పోటీలు, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమాచారం హక్కు చట్టం (ఆర్ టి ఐ యాక్ట్) 2005 అమలులోకి వచ్చిన 20వ ఏళ్ళ అవుతున్న నేపథ్యంలో 20 వసంతాల ఉత్సవం (వైసెన్నియల్ సెలబ్రేషన్స్) సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వేముల సలీం భాష, ఆర్.టి.ఐ పరిశోధకులు యోగి వేమన విశ్వవిద్యాలయం జర్నలిజం శాఖ అధ్యాపకులు డా. తుమ్మలూరు సురేష్ బాబు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డిప్యూటీ చీఫ్ ఎం. శాంత పోటీలను ప్రారంభించారు. సమాచార హక్కు చట్టం చారిత్రక నేపథ్యం గురించి డాక్టర్ సురేష్ బాబు అవగాహన కల్పించారు.చట్టంపై అవగాహన కలిగి ఉండటం ఎంత ముఖ్యమో శాంత వివరించారు. జిల్లాలోని 7 ఏడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థులు వ్యాసరచన, ఉపన్యాసం, చర్చ (డిబేట్), క్విజ్ పోటీలు ఆర్టిఐ యాక్ట్ ప్రాముఖ్యత, పారదర్శకత, ప్రజా బాధ్యతలపై దృష్టి అంశాలపై పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీలలో మొదటి స్థానంలో ఎస్ నరసింహ( ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరు), ఉపన్యాసంలో మొదటి స్థానంలో కే మౌనిక రత్న( ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల పులివెందుల), డిబేట్ విభాగంలో మొదటి స్థానంలో షేక్ జేబా, అఖిఫా బాటల్ (, ఎస్ కే ఆర్ అండ్ ఎస్ కే ఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ



కళాశాల (అటానమస్) కడప), క్విజ్ లో మొదటి స్థానంలో పూజిత, కీర్తి, సాలమ్మ, ( ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల పులివెందుల) విజేతలుగా నిలిచి జోనల్ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. వైవీయూ జర్నలిజం శాఖ అధ్యాపకులు డా. తుమ్మలూరు సురేష్ బాబు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డిప్యూటీ చీఫ్ ఎం. శాంత పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహ రించారు. గెలుపొందిన వారికి అతిథుల చేతుల మీదుగా సర్టిఫికేట్లు, జ్ఞాపి కలను ప్రధానం చేసే అభినందించారు. ఈ కార్యక్రమ నిర్వహణను ఎస్. ఆర్.సి. సమన్వయకర్త డా. ఎల్. రాజ మోహన్ రెడ్డి సమర్థవంతంగా నిర్వహి ంచారు. మైక్రోబయాలజీ అధ్యాపకులు డా. ప్రకాష్ నారాయణ రెడ్డి,ఇంగ్లీష్ అధ్యాపకురాలు జి.పి. ఆశలత, తెలుగు అధ్యాపకురాలు డా. ఎం.వి.ఎన్. సుధారాణి, కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థినిలు పాల్గొని కార్యక్రమ విజయవంతానికి తోడ్పడ్డారు.

# పేదలకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యం

## టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి



**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** దారిద్ర రేఖకు దిగువనున్న ప్రతి పేద కుటుంబానికి, సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 19, 15 డివిజన్లలో నూతన రేషన్ దుకాణాలను శుక్రవారం ప్రారంభించి, కార్డుదారులకు రేషన్ అందించారు. అనంతరం పెన్షన్ దారులకు పెన్షన్ పంపిణీ చేశారు. డివిజన్లలో స్థానిక ప్రజల నుండి పథకాల అమలుపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలన పై ప్రతి కుటుంబం నుండి సంతృప్తి, సంతోషం వ్యక్తం అవుతుందని చెప్పారు. సంక్షేమ పాలనకు నిదర్శనం చంద్రబాబే అన్నారు. విభజన ఆంధ్ర ప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా చంద్రబాబు 16 వేల కోట్ల లోటు లో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపించారని ఆయన గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన వైసిపి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసి, ఆర్థికంగా పాతాళానికి తీసుకువెళ్లిందని తీవ్రస్థాయిలో వైసిపి పాలన తీరును తప్పు పట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ప్రసాద్ బాలిశెట్టి హరి ప్రసాద్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు అమృతం

## సూపర్వైజర్ విజయేశ్వరి



**రాజుపాళెం,మేజర్‌న్యూస్ :** ప్రపంచ తల్లిపాల దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రమైన రాజుపాళెం-2 అంగన్ వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయేశ్వరి ఆధ్వర్యంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈనెల ఏడవ తేది వరకు అంగన్ వాడి కేంద్రాల్లో ఈ తల్లిపాల వారోత్సవాలను జరుపుతామన్నారు అంగన్ వాడి కేంద్రంలో బిడ్డల తల్లులతో జరిగిన సమావేశంలో సూపర్వైజర్ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని వాటి ఆవశ్యకతను వివరించారు పుట్టిన బిడ్డకు గంటలోపే తల్లిపాలను అందించాలన్నారు తల్లిపాల ప్రాధాన్యతను తెలిపిందికే ఈ వారోత్సవాలను నిర్వహి స్తున్నా మన్నారు ఈ కార్యక్రమంలో అంగన్ వాడి కార్యకర్తలు లక్ష్మీదేవి సుమిత్ర పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 3న యోగాసన చాంపియన్షిప్ పోటీలు

- ప్రతిభను వెలికితీసేందుకు గొప్ప వేదిక
- వైఎస్ఎస్‌పి అధ్యక్షురాలు రాధిక



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ఈనెల 3న జిల్లా స్థాయి యోగాసన చాంపియన్షిప్ పోటీలు ఆర్జియూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ క్యాంపస్ లో నిర్వహించనున్నారు. ఈ పోటీల ద్వారా యువతలో శారీరక దారుఢ్యం, మానసిక శాంతి, శ్రమశీలత పెంపొందించడమే కాకుండా, ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేసే వేదికగా నిలవనుంది. అలాగే పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు మెడల్స్ తో పాటు సర్టిఫికేట్ గెలుచుకునే అవకాశం, రాష్ట్రస్థాయిలో పాల్గొనే అవకాశం లభించనుంది. వైఎస్ఎస్‌పి అధ్యక్షురాలు రాధిక మాట్లాడుతూ కడప జిల్లాలోని యోగా క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు ఇది గొప్ప వేదికగా నిలుస్తుందన్నారు.ఆసక్తి ఉన్నవారు 9959 259211,9963628927 నెంబర్లకు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థి పై దాడి చేసి, కన్ను పోయే విధంగా గాయపరచిన భాష్యం స్కూల్

### యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి శివ నాగేంద్ర



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని (ఎస్ వి డి సి) కాలేజ్ సమీపంలో ఉన్న భాష్యం స్కూల్ నందు ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిపై స్కూల్ కరస్పాండెంట్ అయిన నాగ సుబ్బారెడ్డి భౌతిక దాడికి పాల్పడ్డాడు విద్యార్థికి కంటికి గాయమై కన్ను పోయే స్థితికి కారణమైన యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి శివ నాగేంద్ర డిమాండ్ చేశారు. విద్యార్థి పై దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో శుక్రవారం స్కూలును సందర్శించి యాజమాన్యాన్ని నిలదీయగా జరిగిన విషయం వాస్తవమని అంగీకరించి వివరాలను గోపెయంగా ఉంచారన్నారు. ఇటీవల కాలంలో క్రమశిక్షణ పేరుతో యాజమాన్యం విద్యార్థులను తీవ్రంగా వేధిం పులకు పాల్పడుతోందన్నారు. గత నాలుగు రోజులుగా చికిత్స పొందు తున్న విద్యార్థి ఇలాంటి భౌతిక దాడికి పాల్పడిన యాజమాన్యుడిపై మండి పడుతూ ఈ విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారులు తక్షణ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని లేకపోతే ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

# 8,9,10 తేదీలలో జరిగే ఎస్ టి ఎఫ్ ఐ

### ఆల్ ఇండియా మహాసభలు జయప్రదం కోసం జెండా ఆవిష్కరణ




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఈనెల 8, 9 మరియు 10 తేదీలలో కలకత్తాలో జరిగే స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆఫ్ ఇండియా (ఎస్టీఎఫ్ఐ) ఆలిండియా మహాసభలు జయప్రదం చేయాలని కడప యుటిఎఫ్ భవన్ వద్ద ఎస్టిఎఫ్ఐ జెండా ను స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మరియు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి లక్ష్మి రాజా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మి రాజా మరియు యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ ఎస్టిఎఫ్ఐ 9వ ఆల్ ఇండియా మహాసభలు కలకత్తా లో ఆగస్టు 8, 9, 10 తేదీలలో జరుగుతున్నందున దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొంటారని తెలిపారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టటానికి స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అలుపెరగని పోరాటం చేసిందన్నారు. కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అనేక పోరాటాలు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేసిన చరిత్ర ఎస్ టి ఎఫ్ ఐ కు ఉందన్నారు. అలాగే న్యూ ఎడ్యు కేషన్ పాలసీ అమలుపై, ప్రభుత్వ విద్యారంగంలో కాషా యీ కరణను కేంద్ర ప్రభు త్వం అమలు చేయకుండా నిరోధిం చడం కొరకు దేశ వ్యాప్త ఉద్య మాలు చేసిన చరిత్ర కూడా ఎస్ టి ఎఫ్ ఐ కు ఉందన్నారు. ఎస్ టి ఎఫ్ ఐ మహాసభల్లో గతంలో జరిగిన కార్యక్రమాలు సమీక్షిం చుకొని ప్రభుత్వ విద్యారంగం బలోపేతం కోసం, నూతన పెన్షన్ విధానం రద్దు కోసం, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం భవిష్యత్తు పోరాటాల రూప కల్పన చేస్తామని తెలిపారు

# నిరుపేద లకు టార్పాలిన్ పట్టాలు పంపిణీ




**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మండలం, కనంపల్లి గ్రామం లోని పేద కుటుంబా లకు టార్పాలిన్ పట్టాలు షాందసాని ఫౌండేషన్ వారి సహకారం తో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో శుక్రవారం కనంపల్లి గ్రామం లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమం లో సేవాసమితి సభ్యులు బండారు రాజు,రామాంజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల జడ్పిటిసి విజయం తథ్యం

### దీమా వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్.డీ. విజయ జ్యోతి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** కడప జెడ్పి ఆఫీసులో కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం పులివెందుల కాంగ్రెస్ పార్టీ తరపున అనిల్ కుమార్ రెడ్డి ,శివ కళ్యాణ్ రెడ్డి జడ్పిటిసి ఉప ఎన్నికకు నామినేషన్ వేసే కార్యక్రమంలో ప్రక్రియలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి.విజయ జ్యోతి ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఈ జెడ్పిటిసి ఎన్నికల తోనే పూర్వ వైభోగం వస్తుందని కాంగ్రెస్ పార్టీ తరపున రాజశేఖర్ రెడ్డి ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. అవన్నీ కాంగ్రెస్ పార్టీ ఖాతాలోనే పడతాయని అదే బాటలోనే మా రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలారెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు నామినేషన్ వేయడం జరిగింది. జెడ్పిటిసి ఖచ్చితముగా కాంగ్రెస్ పార్టీ దే విజయం అని ప్రజలు కూటమి ప్రభుత్వంపై విసుకు చెందారు వైసిపి పార్టీ కి గతంలో చూసిన అనుభవాలు చాలు ఇంకా అని వారికి ప్రజలు ఓట్లు వేయరు కచ్చితంగా కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఓట్లు వేసి గెలిపిస్తారని, ఇకముందు కాంగ్రెస్ పార్టీ పులివెందుల జడ్పిటిసి విజయంతోనే మొదలవుతుందని పులివెందుల అంటే రాజశేఖర్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి అంటే పులివెందుల నియోజకవర్గం అన్న పేరు మళ్లీ రావాలంటే కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి కచ్చితంగా గెలవాలని ప్రజలు అనిల్ కుమార్ రెడ్డిని జడ్పిటిసి గా గెలిపించాలని ఆమె కోరారు. పులివెందుల నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి ఆలోచనలతో నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి పనిచేస్తున్న పట్టుదలతో ఖచ్చితముగా పులివెందుల మండలం జడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని మీడియా ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి, కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ గౌస్ పీర్, జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్చార్జ్ శివ మోహన్ రెడ్డి, పొద్దుటూరు నియోజకవర్గ ఇన్చార్జి ఇర్ఫాన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ అలీ ఖాన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సిరాజుద్దీన్, మైనార్టీ జిల్లా అధ్యక్షురాలు సంజయ్ కాంత, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుశీల్ కుమార్ విజయ్ కుమార్ రాష్ట్ర మైనార్టీ జనరల్ సెక్రెటరీ మైనుద్దీన్ అట్లూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగయ్య మైనార్టీ జిల్లా అధ్యక్షుడు రహమతుల్లా ఖాన్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు మామిళ్ళ బాబు డివిజన్ ఇన్చార్జులు హరిప్రసాద్ సిద్దిక్ సుల్తాన్ మోహిద్దీన్ ముబారక్ భాషా నీలం గఫార్ చెన్నూరు మండల పార్టీ అధ్యక్షుడు నాగరాజు రెడ్డి , కాంగ్రెస్ పార్టీ లింగాల మండలాధ్యక్షుడు శంకర్ రెడ్డి, చక్రాయపేట మండల పార్టీ అధ్యక్షుడు రామాంజనేయ రెడ్డి ,వేముల మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ ,తొండూరు మండల పార్టీ అధ్యక్షుడు వినోద్ కుమార్ ,ఖాదర్ భాషా, వేమయ్య, బద్రీనాథ్ ,సాయి, దిలీప్ ,అంకాల రెడ్డి, పెళ్లిమర్రి మండల పార్టీ అధ్యక్షుడు మహబూబ్ బాషా, తదితర కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఇన్చార్జులు నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మునిసిపాలిటీ కాంట్రాక్టర్ నిర్వాక ముతో ప్రతిరోజు ప్రమాదాలకి నెలవు

### కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయి వార్డు ప్రజల ఆరోపణ



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని గత వైసీపీ ప్రభు త్వంలో మునిసిపాలిటీకాంట్రాక్టర్ వేసిన సిమెంటు రోడ్డునిర్వాక ముతో ప్రతి రోజు ప్రమాదాలకి నెలవుగా మారా యని స్థానికులు ఆందోళన చెందు తున్నారు. వివరా ల్లోకి వెళితే మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు శ్రీకృష్ణదేవరాయ నగర్ 3 వీధి లో సిమెంటు రోడ్డు వేసిన కాంట్రాక్టర్ నిర్వాహకము లేక మునిని పాలిటీ ఇంజనీర్ విభాగం అధికారుల పర్యవేక్షణ లోపమో తెలియదు గాని ప్రజానీత్యము వాహనాలు ప్రమాదాలకు గురవడంతో స్థానికులు మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే కాంట్రాక్టర్ ఇష్టానుసారముగా నిర్మాణం చేపట్టారు అని ప్రజలు విమర్శిస్తున్నారు . మున్సిపాలిటీ సిబ్బంది కాలువలో డ్రైనేజీ పూడికల తీసేందుకు రోడ్డు మధ్యభాగానా మ్యాన్ హెూల్ ఏర్పాటు చేశారు గాని కాంట్రాక్టర్ మ్యాన్ హెూల్ ఉన్న ప్రదేశం దానిపై ఎలాంటి నిర్మాణం చేపట్టకపోవడంతో ఆ ప్రదేశంలో గుంత ఉన్నట్టు తెలియకపోవడంతో వాహనాలు రహదారిన వెళ్ళేటప్పుడు మ్యాన్ హెూల్ కోసం తీసిన గుంత ఉన్నట్లు తెలియకపోవడంతో ప్రతిరోజు ప్రమాదాలకు నేలువుగా మారాయని రహదారిలో ప్రయాణించే వాహనదారులు. ప్రజలు ఆందోళన చెందు తున్నారు. వాహనాలు మేన హెూవలు పడి ప్రమాదాలు జరగడం వల్ల వాహనాల మరమ్మతులు కోసం భారీగా నిధులు వేచించవలసి వస్తుందని అదేవిధంగా ఏమైనా ప్రమాదం వాటిలితే ఆసుపత్రి ఖర్చులు చెల్లించ ుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వార్డు ప్రజలు తీవ్రంగా విమర్శి స్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ఆ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

# అక్రమాలకు పాల్పడుతున్న యోగువేమన యూనివర్సిటీ వి. సి. ని తొలగించాలి



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ప్రస్తుత ఇంచార్జి వైస్ ఛాన్సెలర్ అల్లం శ్రీనివాసులు గారు కాన్వకేషన్ ముసుగులో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నారని, వెంటనే అతని ఉపకులుపతిగా తొలగించి కొత్తవారిని నియమించాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్, ప్రగతి శిల విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారాయుడు, ప్రగతి శిల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకన్న లు, అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్ లు డిమాండ్ చేశారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వీసీని తొలగించాలని కోరుతూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం యోగవేమన యూనివర్సిటీ రిజిస్ట్రార్ పద్మా గారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతు. ఉన్నత విద్యా మండలి సెక్రటరీ గా పని చేసి, పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు ఎదురుకుంటున్న నజీర్ అహమ్మద్ గారి సహకారం తో కాన్వకేషన్ ముసుగులో అక్రమాలు చేసేలా ప్రస్తుతం యోగి వేమన ఇన్చార్జి వి. సి. గా ఉన్న కొల్లం శ్రీనివాసులు ప్రణాళికలు రచిస్తున్నారని వారు వాపోయారు.తెరవెనుక వైస్సార్సీపీ నాయకుల సిఫార్సులతో, అప్పటి ప్రభుతం నందు యూనివర్సిటీ లో కీలక పదవులు అనుభవించిన అధికారులకు గోల్డ్ మెడల్ బహుకరించేలా నజీర్ అహమ్మద్ పంపిన లిస్ట్ ఇంచార్జి వైస్ ఛాన్సెలర్ గారు ఆమోదించడం వెనక మతలబు ఏంటో? గుండు గుత్తుగా అమ్మినట్లా? లేక ఒక్కొకటి ఒక్కో రేట్ హా అనేది అర్థం కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే రెగ్యులర్ వైస్ ఛాన్సెలర్ నియామకం కోసం రాష్ట్ర ప్రభత్వం సెర్చ్ కమిటీని చేసినదని,కానీ ఇంచార్జి వైస్ ఛాన్సెలర్ గారు ఈ లోపునే వారి మనుషులకు కాన్వకేషన్ వేదిక కోసం జర్మన్ షెడ్ ఏర్పాటుకు ఎలాంటి టెండర్లు పిలవకుండానే నామినేషన్ పద్దతిలో కట్టబెటెందుకు చక చక ఫైల్స్ రన్ చేస్తున్నారని వారికి అడ్వాన్స్ ఇవ్వమ్మని అధికారులని ఒత్తిడి చేస్తున్నారు వారు దుయ్యబట్టారు.అలానే, గోల్డ్ మెడల్స్ తయారు చేసే పని కూడా వారి మనుషులకే ఇస్తూ కమిషన్ల దందా చేస్తున్నారని,ఇంచార్జి వైస్ ఛాన్సెలర్ గా ఉన్న ఇన్ని రోజుల్లో ఎపుడైనా యూనివర్సిటీ అడ్మిషన్స్ ల గురించో, బోర్డు అఫ్ స్టడీస్ మీటింగ్ గాని, అకాడమిక్ షెడ్యూల్ మీద గాని, అకాడమిక్ సిలబస్ ల మీద గాని ఏదైనా దృష్టి సారించారా? అందులో ఆదాయం ఉండదు కనుక, అవి మీకు అవసరం లేదని వారు పేర్కొన్నారు. కావున, యోగి వేమన యూనివర్సిటీ ఇంచార్జి వైస్ ఛాన్సెలర్ అయిన అల్లం శ్రీనివాస రావు గారిని వెంటనే పదవి నుండి తొలగించి, కాన్వకేషన్ ప్రక్రియను వెంటనే ఆపి, కాన్వకేషన్ ముసుగులో అయన చేస్తున్న అవినీతి పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని లేకపోతే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు మధ్యతరగతి కుటుంబాలకు కొండంత అండ

## మాజీ ఎమ్మెల్యే విజయమ్మ – నియోజకవర్గ ఇన్చార్జ్ రితీష్ రెడ్డి

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు మధ్యతరగతి కుటుంబాలకు కొండంత అండఅని బద్వేల్ టిడిపిమాజీ ఎమ్మెల్యే విజయమ్మ. నియోజకవర్గ ఇన్చార్జ్ రితీష్ రెడ్డి తెలిపారు శుక్రవారం ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు విజయమ్మ బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి గా కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని 32వ మున్సిపల్ వార్డులో పెన్షన్ ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనిస్థానిక లబ్ధిదారులకు పెన్షన్లు అందజేసి అదేవిధంగా గడప గడప కు వెళ్లి ఆత్మీయం గా పలకరిస్తూ వారికి రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కూర మీ ప్రభుత్వంలో పేదప్రజల కోసం ప్రభుత్వం అందిస్తున్న పలు రకాల పెన్షన్ లు, వాటి అమలు విధానాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు వారికి తెలియజేశారు.తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పదవి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వృద్ధులు, దివ్యాంగులు, వికలాంగులు, నిరుపేదలకు భరోసా కలిగించేలా సంక్షేమ పథకాలు అమలు అయ్యేందుకు అహర్నిశలు



కష్టపడుతున్నారు అన్నారు. తెలుగుదేశం పార్టీ పుట్టిందే పేద ప్రజల కోసమని వారికీ అన్ని విధాల వారికి లబ్ధి చేకూర్చడమే తెలుగుదేశం పార్టీ నాయకుల ముఖ్య లక్ష్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి టిడిపి సీనియర్ నాయకుడు ఊట్ల సుబ్బరామయ్య టిడిపి నాయకులు కార్యకర్తలు మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# తల్లిపాలు వ్యాధి నిరోధకశక్తి పెంపొందిస్తుంది

## – ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వర్ణలత



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** పిల్లలకు తల్లిపాలు పట్టడం ద్వారా పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెంపొందించవచ్చని ఐసిడిఎస్ సూపర్వైజర్ పి.స్వర్ణలత వెల్లడించారు. శుక్రవారం చింతలమడుగుపల్లి అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. అనంతరం తల్లిపాల యొక్క విశిష్టత, ప్రాముఖ్యతను వివరించారు. పిల్లలకు పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించాలని, బిడ్డకు ఆరు నెలలు పూర్తయ్యే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఫక్రుద్దీన్, సచివాలయ కార్యదర్శి కిషోర్, విఆర్ఓ బాదుల్లా, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడి కేంద్రాలకు స్మార్ట్ టీవీలు

## ఐసిడిఎస్ సిడిపిఓ అరుణ కుమారి



**రాజుపాళెం,మేజర్‌న్యూస్ :** అంగన్ వాడి కేంద్రాల్లో తల్లులు గర్భిణీ మహిళల కుపోషకాహార విలువలు చిన్నారులకు ఆట పాటలు విద్య మొద లగు వాటిని దృశ్య రూపంలో చూపిం చేందుకు స్మార్ట్ టీవీలను అందిం చినట్లు ప్రొద్దుటూరు రూరల్ ఐసిడిఎస్ సిడిపిఓ అరుణకుమారి తెలిపారు మండలంలోని కొర్రపాడు సెక్టార్లో 12 అంగన్ వాడి కేంద్రాలు రాజుపాళెం సెక్టార్ పరిధిలో 17 కేంద్రాలకు మొత్తం 29 స్మార్ట్ 4కె టెలివిజన్లు పంపిణీ చేశామన్నారు అంగన్ వాడి కేంద్రాల్లో చెప్పే విధానం తోపాటు దృశ్యరూపంలో మరింత అవగాహన కల్పిస్తామన్నారు.

# గుండె సంబంధిత వాటిపై అవగాహన

## – సిపిఆర్, లైఫ్ సపోర్ట్ విధానాలపై డెమో




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ఆర్జియూకేటీ పరిధిలోని ఇడు పులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, గుండె సంబం ధిత వైద్యులు డాక్టర్ ఎన్.శ్రావణ్ కుమార్ రెడ్డిలు గుండెసంబంధి తవాటిపై విద్యార్థులకు,అధ్యా పకులకు అవగాహన కల్పిం చారు. శుక్రవారం క్యాంపస్ లో సిపిఆర్, లైఫ్ సపోర్ట్ విధానం గురించి డెమో ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమా రస్వామి గుప్తా, పరిపాలనాధికారి రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె.దీప్తి, అధికారి డా.తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తులసిరెడ్డి జన్మదిన వేడుకలు

## – పార్టీ శ్రేణుల మధ్య కేక్ కటింగ్, శాలువతో సత్కారం



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** మాజీ రాజ్యసభ సభ్యుడు, 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమ చైర్మన్, ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఆయన నివాస గృహంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేక్ కటింగ్, శాలువ కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అంతేకాకుండా పార్టీలకు అతీతంగా అందరూ ఆయనకు శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, కాంగ్రెస్ నాయకులు ధ్రువకుమార్ రెడ్డి, సత్తార్, ప్రసాద్ గౌడ్, సుబ్బారెడ్డి, పూల నజీర్, సుబ్రమణ్య శర్మ, అనిల్ కుమార్ రెడ్డి, అమర్, ఉత్తన్న, వెంకటేష్, వేమరాజ తదితరులు పాల్గొన్నారు.

# లీలావతి వృద్ధాశ్రమంలో 16వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు

## రక్తదాన శిబిరంలో 65 మంది పాల్గొన్నారు



**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని ఇప్పట్ల సమీపాన ఉన్న లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో మౌలి లీలావతి నాగిరెడ్డి గార్ల జ్ఞాపకార్థంగా ఈ ఆశ్రమం నడుపుతున్నట్లు మౌలి కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనసభ్యులు రామ్ గోపాల్ రెడ్డి, జేఎన్టీయూ శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులు, మానవతా స్వచ్ఛంద సంస్థ సాంబశివరెడ్డి, కొండారెడ్డి, రక్త నిధి మెడికల్ అధికారి డాక్టర్ భార్గవ్, లింగాల ప్రాథమిక వైద్యశాల మెడికల్ అధికారి ప్రసన్నకుమార్, డాక్టర్ గౌతమి, ఆంధ్ర బంధు ఆశ్రమం నిర్వాహకులు జనార్ధన్ రెడ్డి, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శుక్రవారం 16వ వార్షికోత్సవంలో భాగంగా ఉదయం 8 :00 గంటల నుండి సాయం త్రం 4:00 గంటల వరకు పులివెందుల ఏ. పి. వి.వి. పి ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ సౌకర్యంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో రక్తదాతలకు ప్రశంసా పత్రం ఇవ్వబడునని వారు అన్నారు. అలాగే ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజన సదుపాయం కల్పించామన్నారు. బ్లడ్ దాతలు 65 మంది బ్లడ్ ఇచ్చినట్లు స్నేహితుమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో చుట్టు పక్కల గ్రామాల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 5 నుంచి వై. వి. యు డిగ్రీ ఇన్స్టంట్ పరీక్షలు

**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధ డిగ్రీ కళాశాలల రెండవ సెమిస్టర్ విద్యార్థులకు ఈనెల 5.వ తేదీ నుంచి ఇన్స్టంట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు వై.వి.యూ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కె ఎస్ వి కృష్ణారావు వెల్లడించారు. బిఏ, బీకాం, బీఎస్సీ, బి.బి.ఎ, బ్యాచిలర్ ఆఫ్ వొకేషనల్ కోర్సులకు సంబంధించిన 2వ సెమిస్టర్ విద్యార్థులు హాజరుకావాలని ఆయన సూచించారు. జిల్లాలోని అన్ని కళాశాల విద్యార్థులు యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రాంగణం లోని ఏపీజే అబ్దుల్ కలాం భవనంలో పరీక్షలు రాయాలన్నారు. విద్యార్థుల హాల్ టికెట్లను చదువుతున్న కళాశాల నుంచి పొందాలని సూచించారు.

# నిరుపేద మహిళకు కానిస్టేబుల్ జాబ్

## – ఆనందం వ్యక్తం తల్లిదండ్రులు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని వెంకటాపురం కాలనీలో నివాసముంటున్న పచ్చి పచ్చి టెంకాయలను అమ్ముకుని జీవనం సాగిస్తున్న సాకే నాగార్జున, నాగేశ్వరి దంపతుల కుమార్తె సాకే నీరజకు పోలీసు కానిస్టేబుల్ జాబ్ వరించింది. శుక్రవారం వెలువడిన పోలీసు కానిస్టేబుల్స్ ఫలితాలలో నీరజ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించింది. ఈమె పులివెందుల వైఎస్సార్ఎం బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ బైపీసీ, లయోలా డిగ్రీ కళాశాలలో బీఎస్సీ పూర్తి చేసి ఎంబీఏ చేయాలనుకుంది. తనకు పోలీసు ఉద్యోగంపట్ల మక్కువ ఉండటంతో అందుకోసం ప్రతిరోజు ఎంతో కష్టపడేది. తన తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని చూసి నీరజ కచ్చితంగా పోలీసు శాఖలో జాబ్ సాధించాలని కష్టపడి చదివింది. ఎస్ఐ పోస్టుకు పరీక్ష రాయగా, ఒక్క మార్కుల్లో చేజారిపోయింది. తన పట్టుదల వీడకుండా కానిస్టేబుల్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి 103 మార్కులు సాధించి కానిస్టేబుల్ ఉద్యోగాన్ని కైవసం చేసుకుంది. ఈమె తల్లి దండ్రులకు ముగ్గురు ఆడపిల్లల సంతానం కావడంతో పెద్దమ్మాయికి వివా హం కాగా, రెండవ అమ్మాయి నీరజ పోలీసు ఉద్యోగం సాధించింది. మూ డవ అమ్మాయి డిగ్రీ చదువుతోంది. ఆడపిల్లలను మగపిల్లల మాదిరిగా చూ సుకుంటూ తమ స్థోమత పిల్లలను బాగా చదివించి ప్రయోజకులను చేయాల నుకున్నారు.తల్లిదండ్రుల కష్టాలను చూసి నీరజ పట్టుదలతో పోలీసు శాఖలో ఉద్యోగం సాధించింది. నీరజ ఉద్యోగం సాధించడంపట్ల తల్లిదండ్రుల తోపాటు పలువురు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

# సివిల్ కానిస్టేబుల్‌గా ఇర్ఫాన్



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పోలీస్ పరీక్ష ఫలితాలలో కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణం ఉద్దికట్ట వీధి కి చెందిన రాజాసాహెబ్ గారి ఉస్మాన్ మునీర్ కుమారుడు ఇర్ఫాన్ 133 మార్కులు సాధించి సివిల్ కానిస్టేబుల్ గా ఎంపిక అయ్యాడు. నిర్దిష్ట సమయం కేటాయించి, పట్టుదల కృషితో కానిస్టేబుల్ ఉద్యోగాన్ని సాధించినట్లు ఇర్ఫాన్ తెలిపారు. కానిస్టేబుల్ గా ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.ఇర్ఫాన్ అన్న అజహరుద్దీన్ కూడా కలసపాడు పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్నారు.

# మండలంలో 90% పెన్షన్ పంపిణీ



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ 90% పూర్తి చేశామని డిప్యూటీ ఎంపీడీవో మురళీమోహన్ తెలిపారు. ఆగస్టు నుండి భర్త చనిపోతే భార్యకు, కొత్త పెన్షన్స్ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. మండలంలో ఎవరికైనా పెన్షన్ అందని యెడల వారి సచివాలయంలోకి వెళ్లి తీసుకోవాలని తెలిపారు. ఎక్కడైనా పెన్షన్ సమస్య వచ్చినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సృజన, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## 3న కడపలో ఆప్కాస్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ మహాసభ

**కడప - మేజర్‌న్యూస్ :** కడప జిల్లా ఆప్కాస్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ మొదటి జిల్లా మహాసభను మూడో తేదీన ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు కడప నగరంలోని యు టి ఎఫ్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు కడప యోగి వేమన విశ్వవిద్యాలయం కన్వీనర్. పి.బి.వి. రామానుజులు రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆప్కాస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పి పవన్ రాష్ట్ర ఆప్కాస్ ఉపాధ్యక్షులు ఎం.వి వరప్రకాశ్రావు ఆప్కాస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు సిఐటియు జిల్లా కార్యదర్శి బి మనోహర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ వెంకటసుబ్బయ్య ఆప్కాస్ రాష్ట్ర అధ్యక్షులు జి చిన్న బాబు జిల్లా నాయకులు ఎం విజయ భాస్కర్ ఎస్. గోపి, డి.తులసినాథరావు పి.రామసుబ్బారెడ్డి ఆర్ వి సుబ్బారావు భయ్యా టి.రాఘవేంద్ర ఏ వినయ్ కుమార్ కే.విజయ్ శంకర్ బి.బాలాజీరావు తదితరులు పాల్గొంటారని జిల్లాలోని ఆప్కాస్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరూ హాజరుకావాలని కోరారు. సమావేశంలో ఆప్కాస్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు పెంపు. ఉద్యోగులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అలాగే 62 సంవత్సరాలు పెంచాలని తొలగించిన ఉద్యోగులందరినీ తిరిగి విధుల్లోకి తీసుకోవాలని వివిధ సమస్యలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు.

## ఎంపిటిసి భర్త షరీఫ్ గుండెపోటుతో మృతి



**కలసపాడు, మేజర్‌న్యూస్:** బద్వేలు నియోజకవర్గానికి చెందిన కలసపాడు ఎంపీటీసీ భర్త షరీఫ్ అనారోగ్యంతో మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి వారి స్వగ్రామానికి వెళ్లి. ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం షరీఫ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. "మీరు అధైర్యపడవద్దు, ధైర్యంగా ఉండండి. పార్టీ తరఫున మేము మీతో ఉన్నాం, అన్ని విధాలా మద్దతుగా ఉంటాం," అని భరోసా ఇచ్చారు. షరీఫ్ సేవలను గుర్తుచేసుకుంటూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపిన వారు. పార్టీ మండల అధ్యక్షులు సుదర్శన్, వైసిపి నాయకులు నారాయణ, రాజుపాలెం సర్పంచ్ రామకృష్ణారెడ్డి, జిల్లా నియోజకవర్గ అనుబంధ విభాగాల నాయకులు చిత్తా రాజశేఖర్ రెడ్డి, రాళ్ల పల్లి నరసింహులు, రాజీవ్ భాష, భాస్కర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాంబాబు, జయన్న, గురయ్యా, అనిల్ రెడ్డి, సింగరయ్య, పులి వీరారెడ్డి, భగీర రెడ్డి, ఖాతా సుబ్బారెడ్డి, వీరనారాయణ,, బద్రి, వైసిపి.పార్టీ నాయకులు కార్యకర్తలు బంధు మిత్రులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## కలసపాడు లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో టిడిపి నేతలు



**కలసపాడు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ పేద బడుగు బలహీన వర్గాల వారికి అండగా టిడిపి నియోకవర్గ నేత మాజీ ఎమ్మెల్యేవిజయమ్మ,నియోజక వర్గ ఇన్చార్జి యువనేత కొనిరెడ్డి రితీష్ కుమార్ రెడ్డిల ఆదేశాల మేరకు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని గత ప్రభుత్వం కంటే నేటి అధికార టిడిపి ప్రభుత్వం ముందంజలో ఉందని తెలుగుదేశం పార్టీ నాయకుడు యువకుడు బుస్సె శ్రావణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుజనా సచివాలయ సిబ్బంది, పాల్గొని లబ్ధిదారులు అందరికీ అందుబాటులో ఉండి వారికి పంపిణీ చేయాల్సిన పెన్షన్ పరిశీలించారు.లబ్ధిదారులకు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు వృద్ధులు, వికలాంగులు, పెన్షన్ దారులు ప్రభుత్వానికి, కృతజ్ఞతలు తెలిపారు అక్కివారిపల్లె కలసపాడు గ్రామాలలో అన్నివర్గాల వారికి అండగా టిడిపి నేతలు అందుబాటులో ఉండి అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలను పొందేందుకు కృషి చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ కె ఆర్ &ఎస్ కె ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (ఏ), కడపలో ఆర్.టి.ఐ చట్టంపై అవగాహన కార్యక్రమం

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** కడప, ఆగస్ట్ 2: సమాచారం హక్కు చట్టం (ఆర్.టి.ఐ), 2005 అమలులోకి వచ్చిన 20వ వార్షికోత్సవం (వైసెన్నియల్ ఉత్సవాల) సందర్భంగా, ఎస్ కె ఆర్& ఎస్ కే ఆర్ ప్రభుత్వ మహిళా కళాశాల (కడపలో నోడల్ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో వైభవంగా ఇంటర్-కళాశాల స్థాయి పోటీలు, అవగాహన కార్యక్రమం ,నిర్వహించబడిందని కళాశాల ప్రిన్సిపాల్, వేమల సలీం బాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో 7 కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాసరచన, ఉపన్యాసం, చర్చ (డిబేట్), క్విజ్ వంటి పోటీలు ఆర్టీఐ చట్ట ప్రాముఖ్యత, పారదర్శకత మరియు ప్రజా బాధ్యతలపై దృష్టి కేంద్రీకరించాయి. వ్యాసరచన పోటీలలో మొదటి స్థానంలో ఎస్ నరసింహ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరు, ఉపన్యాసంలో మొదటి స్థానంలో కే మౌనిక రత్న, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల పులివెందుల, డిబేట్ నందు మొదటి స్థానంలో షేక్ జేబా, అఖిఫా బాటల్, ఎస్ కే ఆర్ మరియు ఎస్ కే ఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల (అటానమస్) కడప, క్విజ్ నందు మొదటి స్థానంలో పూజిత, కీర్తి, సాలమ్మ, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల పులివెందుల గెలుపొందారు. వీరికి ఈనెల ఆరవ తేదీన ఇదే కళాశాల నందు జరిగే జోనల్ స్థాయి కాంపిటీషన్స్ లో పాల్గొనడానికి అర్హత లభించింది. న్యాయనిర్ణేతలుగా డా. టీ. సురేష్ బాబు, అకడెమిక్ కన్సల్టెంట్ - జర్నలిజం విభాగం, యోగి వేమన యూనివర్సిటీ మరియు శ్రీమతి ఎం. శాంత, డెప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, కడప హాజరై పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. వారు యువత



ఆర్టీఐ చట్టంపై అవగాహన కలిగి ఉండటం ఎంత ముఖ్యమో వివరించారు. గెలుపొందిన వారికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా సర్టిఫికేట్లు మరియు జ్ఞాపికలను అందచేశారు. ఈ కార్యక్రమ నిర్వహణను డా. ఎల్. రాజ మోహన్ రెడ్డి, కోఆర్డినేటర్ సమర్థవంతంగా నిర్వహించారు. డా. ప్రకాష్ నారాయణ రెడ్డి (మైక్రోబయాలజీ అధ్యాపకులు), జి.పి. ఆశలత (ఇంగ్లీష్ అధ్యాపకురాలు), మరియు డా. ఎం.వి.ఎన్. సుధారాణి (తెలుగు అధ్యాపకురాలు), కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థినిలు పాల్గొని కార్యక్రమ విజయవంతానికి తోడ్పడ్డారు.

# స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి

### చంద్రబాబు, లోకేష్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి : సిపిఐ డిమాండ్.

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** ఈ నెల 5 న విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కరెంట్ ఆఫీస్ ల వద్ద సిపిఐ ధర్నా నిర్వహిస్తున్నట్లు సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ మండల కార్యదర్శి రవికుమార్ సహాయ కార్యదర్శి కేశవులు తెలిపారు. విద్యుత్ ఛార్జీల పెంచడం, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని పట్టణంలోని ప్రతి షాపు యజమానులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న మోసాలను వ్యతిరేకించాలని కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని పోరుమామిళ్ల గ్రామపంచాయతీ నుండి ప్రతి షాపు యజమాని మంగళవారం జరిగే ధర్నాకు సంఘీభావం తెలియ జేయాలని అలాగే ఈ నిరసన ధర్నాకు మండలంలోని ప్రతి ఒక్కరూ కూడా హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టండి వాటి వల్ల నష్టం జరుగుతుందని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు చెప్పిన మాటలు నీటి మాటలేనా అని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐటీయూసీ, ఇన్సాబ్, మహిళా సంఘాలు ననమాల చెన్నయ్య, ఏఐటియుసి మండల




కార్యదర్శి సఫా, చాంద్ భాష , విష్ణు, శ్రీనివాసులు, రామసుబ్బయ్య, వెంకటసుబ్బయ్య, వెంగయ్య, విశ్వాసమ్మ, షాహిదా, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు

## నిజనిర్ధారణలో ముద్దాయికి 3 సంవత్సరాల జైలు శిక్ష రూ. 10,000 జరిమానా

## ఎస్సై రవికుమార్

సింహాద్రిపురం క్రైమ్, మేజర్‌న్యూస్ : 2018 వ సంవత్సరం మే 4వ తేదీన సింహాద్రిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైనటువంటి కేసులో నిజం నిర్ధారణ కావడంతో ముద్దాయి వెలుగోటి రామలింగేశ్వర రెడ్డి కి కడప జిల్లా కోర్టు మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు 10 వేల రూపాయల జరిమానాలను విధించడం జరిగిందని సింహాద్రిపురం ఎస్సై రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పత్రికా ముఖంగా తెలియజేస్తూ చింతలపల్లి అంకాలమ్మ కు చెందిన పొలంలో ముద్దాయి రామలింగేశ్వర్ రెడ్డి అక్రమముగా ప్రవేశించి గుంతలు తీయగా, పట్టా పొలంలో గుంతలు ఎందుకు తీసారో బాధితురాలు ప్రశ్నించగా ముద్దాయి కోపంతో ఫిర్యాదిని, ఫిర్యాది భర్తను కులం పేరుతో సంఘటనకు సంబంధించి సింహాద్రిపురం పోలీసు వారు కేసు నమోదు చేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా అనేక విచారణ అనంతరం 01.08.2025 వ తేదీ జిల్లా కోర్టు నిందితునికి కావడంతో మూడు సంవత్సరముల జైలు శిక్ష మరియు 10 వేల రూపాయల జరిమానా విధించినారు.ఈ కేసులో ముద్దాయికి శిక్షపడేలా కృషిచేసిన పిపి బాలాజీ ని మరియు పోలీస్ సిబ్బందిని రాజశ్రీ కడప జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అభినందించినారు .



## ఉచిత నోటుపుస్తకాల పంపిణీ

**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలంలోని చిత్తా శౌరి రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ సహకారంతో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతుల ఆధ్వర్యంలో వారి ప్రతినిధులు ఎల్. ప్రసాద్ రెడ్డి బి. మఠం మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లైన లిం గాలదిన్నేపల్లె, తొట్లపల్లె, నరసన్నపల్లె, కందిమల్లాయపల్లె, కొత్త బసవాపురం, యాదవపాలెం, సోమిరెడ్డి పల్లె, రవీంద్రనగర్, గుండాపురం, టి. చౌదరి వారి పల్లె, దేవనగరం, కేశవాపురం, పూంద్లచెన్నుపల్లెల్లో చదువుతున్న బాలబాలిక లు 496 మందికి ఉచితంగా 1860 నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని పేద పిల్లలకు కొంత సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ నోటు పుస్తకాల పం పిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బి. మఠం మండల విద్యాశాఖ అధికారి డి. పుల్లయ్య మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కందిమల్ల యపల్లెలో హాజరై పిల్లలకు నోటు పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయిని, ఉపాధ్యాయులు , విద్యా ర్థులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.